# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వసంత


అనంతపురము | సంపుటి:02 | సంచిక:161 | శుక్రవారం | ఫిబ్రవరి 14, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa,Kakinada,Vijayawada, Circulated at AndhraPradesh & Telangana




# శభాష్ సీపీ గారు..

- వాట్సప్ గ్యాంగ్ లకు వణుకు పుట్టిస్తూ...
- బైన్డోవర్ కేసులపై బడాప్రణాళికలతో..
- అబద్ధాల వాయిస్ లపై నిశితంగా ఆలోచిస్తూ..
- అసత్యపు కూతలు రాతలపై ఆరా తీస్తూ..
- ప్రతిభకు పట్టం కడుతూ..
- ఒత్తుడిలున్నా తల్గొగ్గక ..
- సంస్కరణలే ప్రధాన అజెండాగా..
- సమాజ శ్రేయస్సుకు సలహా సూచనలిస్తూ..
- ఔరా అనిపిస్తున్న సీపీ రాజ శేఖర్ బాబు...

- నేరాలపై ప్రత్యేక దృష్టి
- రాజకీయం.. రాజీకీయమే
- సర్కిల్ కార్యాలయాలపై చక్కటి ప్రణాళికలు..
- నిబద్ధత,నిజాయితీ వైపే నిలబడటం..
- ఖాకీచులాటలకు కళ్లెం వేస్తూ...
- కొన్ని ఫిర్యాదులున్నా క్షుణ్ణంగా పరిశీలిస్తూ...
- అలసత్వం వహిస్తే ఆలోచించని వైనం

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

"Never..I Am In The Hands Of LawAnything HappennsIts Not My Flaw" ఎప్పుడూ ..నేను న్యాయ చేతుల్లో ఉన్నానుఏదైనా హ్యాపీనెస్ఇది నా లోపం కాదు అన్నట్లు ఒక సమర్ధ వంత మైన అధికారి ఒక వ్యవస్థకు బాధ్యత తీసుకుంటే ఆ వ్యవస్థ కొంత కాలం పాటు పటిష్టంగా ఉంటుందనేది నిజం. అలాంటి అధికారుల పరంపర కొనసాగితే సమాజం చల్లగా రక్షితం అవుతుందనేది ప్రజల భావన కూడా.ఇలా ఎంత మంది అధికారులు నిజాయితీగా ఉంటారనేది కూడా చెప్పడానికి వీలుకాదు.సంస్కరణలు చేసిన ప్రతి అధికారి గొప్ప చేయని వారు పనికి రాని వారు అవుతారా అంటే అది కూడా కొంత పొరపాటు అవుతుంది.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రస్తుతం ఒక వ్యవస్థ ఇంకో వ్యవస్థ లోకి దూరి వాటిని విచ్ఛిన్నం చేస్తున్న తరుణంలో నిజాయితీ తో సమయ పాలన తన ఆధీనంలో ఉన్న కింది స్థాయి సిబ్బంది నికుడా పరిగణనలోకి తీసుకుని వారికి మనోధైర్యాన్ని నింపడం అనేది నేటి కాలం లో అరుదుగా కనిపిస్తున్నవేనని చెప్పాలి.

తప్పులుంటే తక్షణమే చర్యలు తీసుకోవడం ఏ తప్పు లేక పోతే తడబాటులేకుండా వెన్ను తట్టి ప్రోత్సహించడమనేది సాధారణ విషయం కాదు.కానీ బెజవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తన ముద్ర ఆ శాఖలో నిలుపుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నగర పోలీస్ కమిషనర్ గా రాజశేఖర్ బాబు బాధ్యత లు చేపట్టారు. చేపట్టిన తొలినాళ్ళ లోనే దేశం మొత్తం అచ్చర్యం కలిగించిన ముంబై నటి కాదంబరి జైత్వాని కేసులో మాజీసీపీ డీసీపీ ఇబ్రహీంపట్నం సీఐ పై వేటు వేయడానికి తగిన స్థాయిలో తన వృత్తి ధర్మాన్ని పాటించి ఔరా అనిపించుకున్నారు.

నగరంలో బ్లేడ్ బ్యాచ్ గాంజా అల్లరి మూకలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి చర్యలు తీసుకోవడం జరిగింది. దీంతో నగరం కొంత హాయిగా ఉందని చెప్పాలి. కమిషనరేట్ పరిధిలో ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్ లకు కొంత స్వేచ్ఛను ఇచ్చి పూర్తి స్థాయి శాంతి భద్రతలను అదుపులోకి తీసుక వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

బైన్డోవర్ ,సోషియల్ మీడియా ఇతర సామాజిక మద్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టేవారిని నిశితంగా పరిశీలిస్తూ చట్టపర మైన చర్యలు తీసుకునేందుకు ఏమాత్రం సందేహించకుండా గట్టి చర్యలు చేపట్టారు. గతంలో భవాని పురం పోలీసులపై సోషియల్ మీడియా వేదికగా జరిగిన ప్రచారాన్ని స్థానిక సీఐ ఉమామహేశ్వరరావుకు సూచనలు చేయడంతో ఆ స్టేషన్ పరిధిలో ఆ అకృత్యాలు ఆగిన మళ్ళీ కొంత చాప కింద నీరులా జరుగుతున్న విధానాన్ని గమనించి త్వరలో బెజవాడ నగరం అచ్చర్య పోయేలా భవాని పురం సీఐ ఉమామహేశ్వరరావు కు గట్టి సందేశము ఇవ్వనున్నట్లు కూడ సమాచారం అందుతోంది.

ఇక మాచవరం పోలీస్ స్టేషన్,ఇబ్రహీంపట్నం స్టేషన్ పరిధిలో జరిగిన జరుగుతున్న కొన్ని సంఘటనలపై లోతుగా విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో

## కన్నులపండువగా వీరభద్రుడి రథోత్సవం



లోపలి పేజీలో



## వల్లభనేని వంశీ అరెస్టు

2లో



## బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన పనిలేదు

-నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టాం

-రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

బర్డ్ ఫ్లూ పై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్ ఫ్లూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరుగుచున్నదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ సమస్య పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు బోపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలతో కూడా చర్చించారన్నారు. కేంద్ర నుండి ఇప్పటికే పలు బృందాలు రాష్ట్రానికి వచ్చాయని, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని ఆయన తెలిపారు.

మిగతా 2లో



# ఏపీ..హ్యాపీ అని పర్యాటకులు భావించాలి

-ఈ ఏడాది టూరిజం శాఖలో 20 శాతం వృద్ధిరేటు సాధించాలి

-టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగి

-టూరిజం, కల్చరల్ రంగాల్లో ఈవెంట్ క్యాలెండర్ ప్రకారం కార్యక్రమాలు

-పర్యాటకశాఖపై సమీక్షలో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు ఏపీ...హ్యాపీ అనుకునేలా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుని పర్యాటకలను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని తెలిపారు. 2025-26 మధ్య 20 శాతం వృద్ధిరేటును పర్యాటక శాఖ సాధించాలన్నారు. సచివాలయంలో పర్యాటకశాఖపై ముఖ్యమంత్రి గురువారం సమీక్షించారు. టూరిజం ఈవెంట్స్, కల్చరల్ ఈవెంట్స్, హోటల్ రూముల నిర్మాణం, పెట్టుబడులు, ల్యాండ్ లీజ్ పాలసీ, హోంస్టేలు వంటి వాటిపై సమీక్షలో చర్చించారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే రాష్ట్రానికి రూ.1,217 కోట్లు పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నామని, రూ.45 కోట్లతో 11 టూరిజం రిసార్టులు, హోటళ్లు పునరుద్ధరించామని అధికారులు వివరించారు.

కేంద్రం ప్రభుత్వం నుంచి ప్రసాద్ పథకంలో భాగంగా అన్నవరం దేవాలయం, ఎస్ఎఎస్‌సీఐ కింద గండికోట, అఖండ గోదావరి, స్వదేశ్ దర్శన్ 2.0 కింద అరకు, లంబసింగి, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్మెంట్ కింద అహోబిలం, నాగార్జున సాగర్ ఎంపికైనట్లు అధికారులు వివరించారు. వివరించారు.

మిగతా 2లో

## లోక్‌సభ ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు



-లోక్‌సభలో నూతన ఆదాయపు పన్ను బిల్లును ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్

- సెలెక్ట్ కమిటీకి సిఫార్సు చేయాలని స్పీకర్‌ను కోరిన ఆర్థికమంత్రి

- విపక్షాల వాకౌట్

- మార్చి 10కి సభ వాయిదా

న్యూఢిల్లీ: నూతన ఆదాయపు పన్ను బిల్లు-2025'ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. ఈ బిల్లును లోక్‌సభ సెలెక్ట్ కమిటీకి సిఫార్సు చేయాలని స్పీకర్ ఓం బిర్లాను నిర్మల కోరారు. లోక్‌సభ సెలెక్ట్ కమిటీ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సభ్యుల వివరాలు, దాని పనితీరుకు సంబంధించిన మార్గదర్శకాలను పరిశీలించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో

## తమిళనాడులో పవన్ కల్యాణ్ పర్యటన

- కుమారస్వామికి ప్రత్యేక పూజలు

చెన్నై: ఆలయాల సందర్శనలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమిళనాడులో పర్యటిస్తున్నారు. ఉదయం ఆయన కుంభకోణం సమీపంలోని స్వామిమలై క్షేత్రానికి చేరుకోగా ఆలయ అధికారులు, వేద పండితులు స్వాగతం పలికారు. అక్కడ కుమార స్వామిని దర్శించుకుని పవన్ కల్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత వేద ఆశీర్వచనం పొందారు. పవన్ పర్యటనలో ఆయన కుమారుడు అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యుడు ఆనంద్ సాయి ఉన్నారు. స్వామిమలైలో స్థానిక బీజేపీ నేతలు పవన్‌ను కలిశారు.



ప్రజాభూమి

## వల్లభనేని వంశీ అరెస్టు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-

వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ పోలీసుల సహకారంతో ఎపి పోలీసులు ఆయనను రాయదుర్గంలోని మైహోం భుజాలో అరెస్ట్ చేశారు. అనంతరం వంశీని గచ్చిబౌలి నుంచి ఔటర్ రింగు రోడ్డు మీదుగా విజయవాడకు తరలించారు. ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులో



వల్లభనేని వంశీని ఎపి పోలీసులు అరెస్టు చేశారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో వంశీ నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసులో వంశీ ముందస్తు బెయిల్ తీసుకున్న విషయం తెలిసిందే. వైసిపి నేతలను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసి చిత్ర హింసలు పెడుతోందని వైసిపి నేతలు ఆరోపణలు చేస్తున్నారు. టిడిపి ఆఫీస్ దాడి కేసులో ఫిర్యాదు దారుడు సత్యవర్ధన్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని వైసిపి నేతలు ఆరోపణలు చేస్తున్నారు.

# బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన పనిలేదు

మొదటిపేజీ తరువాయి

బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎటు వంటి భయం లేకుండా బాగా ఉడికించిన గ్రడ్లను, మాంసాన్ని నిరభ్యంతరంగా తినవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు, సమాచారం వల్ల ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ప్రజలు బయాందోళనలకు గురయ్యేలా బర్డ్ ఫ్లూ పై తప్పుడు వార్తలు, సమాచారాన్ని వ్యాప్తి చేసేవారి పై కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లా బాదంపూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, కానూరు మరియు కృష్ణా జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫ్రౌల్ట్రీల్లో ఈ వ్యాది సోకినట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలను బయో సెక్యురిటీ జోన్లుగా ప్రకటించి, అధికారులను, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో రాకపోకలను, దాణా రవాణాను నియంత్రిస్తున్నామని, ఒక ఫౌల్ట్రీ కూడా లేకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను కూడా తీసుకుంటున్నామని మరియు ఈ పరిధికి బయటనున్న ప్రాంతాల్లో ఎటు వంటి ప్రభావం ఉండదని మంత్రి తెలిపారు. ఇతర ప్రాంతాల్లో ఈ వ్యాధి సోకిన దాఖలాలు ఇప్పటి వరకూ ఏమీ కనిపించలేదని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారన్నారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు డా.టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు. ఆయా ప్రాంతాలను రెడ్ జోన్ లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పాటు 340 గ్రడ్లను నాశనం చేయడం జరిగిందన్నారు. మరో రెండు మూడు ఫౌల్ట్రీలో 1.40 లక్షల కోళ్ల వరకూ ఉన్నాయని, వాటిని కూడా కాల్చేసే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

# శభాష్ సీపీ గారు..

మొదటిపేజీ తరువాయి



ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో జరిగిన కొన్ని సంఘటనలపై అడిసిపి రామకృష్ణ నేతృత్వంలో విచారణ జరిపి చర్యలు చేపట్టేందుకు కూడా సిద్ధమైన ట్లు తెలియవస్తుంది. ఓ కేసు విషయం లో నిర్లక్ష్యంగా వ్యవహరించి న తీరుపై సత్యనారాయణ పురం స్టేషన్ సీఐని బదిలీ కూడా చేయడం జరిగింది.ఇలా ఆయా స్టేషన్లలో జరిగే విధి విధానాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న సిపి రాజశేఖర్ బాబు కొత్తపేట సీఐ విషయంలో సత్యం వైపే నిలబడి రాజకీయ ప్రేరేపితం కోసం ఈ ఉద్యోగం ఇక్కడ చేయలేమని అవమానంగా భావించి సెలవు పై వెళ్లిన సీఐ కొండలరావు ని తిరిగి అదే స్టేషన్ లో విధులు నిర్వర్తించేలా చేయడం చూసి ఆ ప్రాంత ప్రజలు సిపి పై హర్షాతిరేకాలు వ్యక్తం చేయడంతో పాటు కింది స్థాయి సిబ్బంది కూడా సెల్యూట్ సిపి సాబ్ అని అంటున్నారు. అయితే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ముందుకు పోతున్న సిపి రాజశేఖర్ బాబు ఆలోచన విధానాన్ని అందిపుచ్చుకోవడం లో కొన్ని స్టేషన్లు వెనుకబడి ఉన్నట్లు గా ప్రచారం జరగడంతో పాటు భవనిపురం స్టేషన్ పరిధిలో సీఐ ఉమామహేశ్వరరావు చేపట్టిన చర్యలతో పాటు ఇంకొంత మెరుగయిన రీతిలో సోషియల్ మీడియా వేదిక జరుగుతున్న సంఘటనలపై దృష్టి సారించి పటిష్టమైన చర్యలు చేపడితే ఈ నగరానికి పట్టిన గ్రహణం కొంతయిన వీడుతుందని అక్కడి ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీ...హ్యాపీ అని పర్యాటకులు భావించాలి

మొదటిపేజీ తరువాయి

పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఈవెంట్స్పర్యాటకులను ఆకట్టుకునేందుకు 2025-26 ఏడాదికి సంబంధించి టూరిజం ఈవెంట్స్ క్యాలెండర్‌ను రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులోభాగంగా మొత్తం 37 టూరిజం ఈవెంట్స్‌లో 2 కీ ఇంటర్నేషనల్ ఈవెంట్స్, 12 మెగా ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు అధికారులు వివరించారు. మెగా ఈవెంట్స్, కీ ఈవెంట్స్ యూనివర్సిటీల్లో నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. మ్యూజికల్ కల్చర్‌ను ఈవెంట్స్‌లో ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి శిల్పారామాల్లో యేడాదిపాటు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. నంది అవార్డుల ప్రదానంపైనా కసరత్తు చేయాలని ఆదేశించారు. వీటితో పాటు ఎంటర్టైన్మెంట్‌కు సంబంధించిన క్యాలెండర్ కూడా రూపొందించాలని సీఎం సూచించారు. చిల్డ్రన్స్, యూత్, మహిళలు, సీనియర్ సిటిజన్స్ వారీగా కార్యక్రమాల కేలండర్ రూపొందించాలన్నారు. కల్చరల్ ఈవెంట్స్ లో భాగంగా స్టేట్ ఈవెంట్, జిల్లా ఈవెంట్, అన్ని జిల్లాల్లో ఈవెంట్స్ నిర్వహించాలని సూచించారు. ఇందులో సంక్రాంతి సంబరాలు, ఉగాది ఉత్సవాలు అన్ని జిల్లాల్లో నిర్వహించనుండగా, 10 జిల్లాల్లో 9 స్టేట్ లెవెల్ ఈవెంట్స్ నిర్వహించనున్నారు. గండికోటను బ్రాండింగ్ చేయండిజల, గిరి, వన దుర్గంగా పేరుగాంచిన గండికోటలాంటి ప్రాంతం దేశంలో ఎక్కడా లేదని, దీన్ని మరింత బ్రాండ్ చేయాలని సీఎం సూచించారు. గండికోటతో పాటు కడప దర్గా, ఒంటిమిట్ట రామాలయం, సోమశిల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. శ్రీశైలాన్ని శక్తి పీఠంగా మార్చేందుకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీశైలం డ్యాం, అటవీ, మల్లన్న దేవాలయం అన్నీ ఒకేచోట పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందడానికి శ్రీశైలానికి కలిసొచ్చిన అంశమని, ఎకో టూరిజానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలానికి రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పెరుగుతోందని, రోడ్ల వెడల్పునకు చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని ఆదేశించారు. పర్యాటక శాఖకు సంబంధించి ఎంత విలువ చేసే ఆస్తులున్నాయో అంచనా వేయాలని, ఎక్కడ రెవెన్యూ ఎక్కువగా వస్తుందో అక్కడ ప్రోత్సాహకాలు మరింత పెంచాలని అన్నారు. పర్యాటకంలో పెట్టుబడులు పెట్టేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలను ఎస్క్రో అకౌంట్ ద్వారా వెంటనే మంజూరు చేయాలని సీఎం అన్నారు. ప్రకృతిసేద్య ఆహారాన్ని ప్రమోట్ చేయండిరాష్ట్రంలోని పలు గ్రామాల్లో ఇప్పటికీ సాంప్రదాయక ఇళ్లు ఉన్నాయని, వాటిని ఆధునీకరణ చేయాలన్నారు. అదేవిధంగా టూరిజం హోటళ్లలో అందించే ఆహారం విషయంలోనూ మార్పులు తీసుకురావాలన్నారు. ప్రకృతిసేద్య ఆహారాన్ని ప్రమోట్ చేయాలని సూచించారు. తద్వారా పర్యాటకుల ఆరోగ్యం బాగుండటంతో పాటు సాగురైతులకు కూడా మేలు చేకూరుతుందని సీఎం అన్నారు. ఏపీలో నెంబర్-1 ఫుడ్ లభిస్తుందన్న భావం పర్యాటకుల్లో కలిగించాలన్నారు. అవసరమైతే షెఫ్‌లకు ట్రైనింగ్ ఇచ్చి స్కిల్ అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. ప్రపంచంలో హోటల్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ట్రెడిషనల్ కాలేజీల్లో హోటల్‌మేనేజ్మెంట్‌పై శిక్షణ ఇవ్వాలన్నారు. టెంట్ సిటీలుగా గండికోట, సూర్యలంక, లంబసింగితిరుపతి, విశాఖపట్నంలో జూ పార్కులు ఉన్నట్లు ఇప్పటికీ చాలామందికి తెలియడం లేదని, ప్రచారం కల్పించి సందర్శకులను పెంచాలని సూచించారు. వాటర్ ఫాల్స్ రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో ఉన్నాయో గుర్తించి ప్రచారం కల్పించాలన్నారు. విశాఖ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, తిరుపతిని పర్యాటకంలో యాంకర్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలన్నారు. కోనసీమలో హౌస్ బోట్స్ ప్రవేశపెట్టడంతో పాటు విశాఖ బీచ్‌ను మరింత అభివృద్ధి చేయాలన్నారు. గండికోట, సూర్యలంక, లంబసింగిని టెంట్ సిటీలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. రూప్‌వేల నిర్మాణానికి కూడా అవకాశాన్ని బట్టి పీపీపీ విధానంలో ఏర్పాటు చేయాలని సూచించారు. వీటన్నింటికీ 3 నెలల్లోనే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. మరో నాలుగు నెలల్లో ఏపీ హ్యాపీ స్టేట్ అని పర్యాటకులు అనుకనే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం డెవలప్మెంట్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, అధికారులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు

మొదటిపేజీ తరువాయి

ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ విపక్ష పార్టీల సభ్యులు నినాదాలు చేశారు. వారు నినాదాలు చేస్తుండగానే, బిల్లును ప్రవేశపెట్టే తీర్మానానికి లోక్‌సభలోని మెజారిటీ సభ్యుల నుంచి స్పీకర్ ఆమోదాన్ని పొందారు. అనంతరం విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం నడుమ లోక్‌సభ సమావేశాలను మార్చి 10వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు.

నూతన ఆదాయపు పన్ను బిల్లును లోక్‌సభ సెలెక్ట్ కమిటీ సమీక్షించి, దాని నివేదికను తదుపరి లోక్‌సభ సమావేశాల్లో మొదటి రోజున స్పీకర్‌కు సమర్పించను న్నారు.ఇక సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఛైర్మన్, బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ వక్ఫ్ సవరణ బిల్లుపై తాము రూపొందించిన నివేదికను లోక్‌సభలో ప్రవేశపెట్టారు.'నూతన ఆదాయపు పన్ను బిల్లు-2025'ను లోక్‌సభలో ప్రవేశపెట్టడం వల్ల, 60 ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చిన 'ఆదాయపు పన్ను చట్టం-1961' స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చే దిశగా ముందడుగు పడింది. నూతన చట్టాన్ని 'ఆదాయపు పన్ను చట్టం 2025' అని పిలువనున్నారు.

దీన్ని 2026 సంవత్సరం ఏప్రిల్ నుంచి అమల్లోకి తెచ్చే అవకాశం ఉంది. పన్ను చట్టాలను ప్రతీ ఒక్కరు సులభంగా చదివి, అర్థం చేసుకులా సరళమైన భాషలో నూతన ఆదాయపు పన్ను బిల్లుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టంలో ఉన్న 'మదింపు సంవత్సరం' (అసెస్‌మెంట్ ఈయర్), గత సంవత్సరం (ప్రీవియస్ ఈయర్) లాంటి పదాలను తొలగించి, వాటి స్థానంలో ట్యాక్స్ ఈయర్ (పన్ను సంవత్సరం) అనే పదాన్ని చేర్చారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వసంత

ప్రజాభూమి ప్రతినిధి జి.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.విజయవాడ రూరల్ మండలంలోని 8 మంది లబ్ధిదారులకు 5,99,931 రూపాయలు మంజూరవ్వగా, అలాగే ఇబ్రహీంపట్నం మండలంలోని 9మందికి 4,66,301 రూపాయలు మంజూరయ్యాయి.ఈ ఆర్థిక సాయాన్ని చెక్కుల రూపంలో గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే వసంత అందజేశారు.చెక్కులతోపాటు సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను కూడా అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.సీఎం చంద్రబాబు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వసంత

ప్రజాప్రతినిధి జి.కొండూరు

మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విజయవాడలోని పటమటలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్ని అబ్రాడ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు,విజయవాడ తూర్పు శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు.విదేశాలకు వెళ్లే విద్యార్థులకు సరైన గైడ్ లెన్స్ ఇచ్చి వారి ఉజ్వల భవితకు బాటలు వేయాలని అన్ని అబ్రాడ్ యాజమాన్యానికి సూచించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ...... అనంతరం విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామ వాస్తవ్యులు జనసేన పార్టీ నాయకులు గంధం శివ నాగేశ్వరరావు,మహాలక్ష్మి ల మనమరాలు చిన్నారి చందన ప్రియ పుష్పాలంకరణ వేడుకలు విజయవాడలో నిర్వహించగా, ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వసంత పాల్గొని,పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పేరంటాల అమ్మ అంకమ్మ తల్లి మరియు చింతయ్య వీరమ్మ తల్లి అమ్మవార్ల దేవస్థానం ద్వాదశ వార్షిక మహోత్సవ వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత పాల్గొని,దేవాలయంలో దేవతా మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా),అన్ని అబ్రాడ్ సి.ఈ.ఓ కోవెలమూడి శివ గారు, ఎం.డి దారా వివేక్ శ్రేయోభిలాషులు,ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఆస్తి కోసం సిగ పట్టు

ఆస్తి మూడు కోట్లు వారసులంటూ సిగ పట్టు

పలాసలో స్థలం మాదేనంటూ తెరపైకి మరికొందరు

కౌన్సిలర్ బోర బుజ్జి కి రిజిస్ట్రేషన్ నైనా స్థలం వేరే చోట మేమే వారసులంటున్న మాజీ ఎమ్మెల్యే కుటుంబీకులు

కులం గోత్రం ఆధారంగా నకిలీలతో సాక్ష్య సంతకాలు

లిటిగేషన్ తీర్పే సమగ్ర కొట్టేయడానికి బంగారం వ్యాపారి సిద్ధం

హాట్ టాపిక్ గా మారిన ఊరు

సొమ్ము రామ భజన బాగోతం

ప్రజాభూమి పలాస:

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో కేటీ రోడ్డుకు ఆనించి పశ్చిమ దిశలో ఉన్న మధురిమ ఎలక్ట్రికల్ షాప్ పక్కన 19/3 సర్వే నెంబర్లు అప్పరంగా 3 కోట్లు విలువైన ఆస్తి కనిపించడంతో దీనికి రోజురోజుకు వారసులు పుట్టుకొస్తున్నారు సుదీర్ఘకాలం ఎక్కడ టీ కొట్టు నడిపే కరోనా పాండమిక్ తర్వాత అత్త సొమ్ము అల్లుడు దానం మాదిరిగా వేరే వస్త్ర దుకాణానికి సబ్లీజికి ఇచ్చి సొమ్ములు సంపాదించిన లీజుదారుడు నెయ్యల రామారావు ఆ తరువాత నా తనకు ఎన్నాళ్లు లీజుకి ఇచ్చిన వ్యక్తి కాంట్రాక్ట్ లో లేకపోవడంతో కాలం చేసి ఉంటాడని భావించి ఏకంగా ఆ ఆస్తి తన కుమారుడు పేరిట దారాదక్తం చేసిన అంశాన్ని మంగళవారం ఆస్తి మీరే పత్రాలు మాత్రం మావి పేరిట ఒక కథనాన్ని ప్రచురించింది దీంతో 565.5 చదరపు అడుగుల స్థలం మూడు కోట్లు



పలుకుతుందంటే కాశీబుగ్గలో భూములు విలువలు మామూలుగా లేవని తెలుసుకున్న అసలు కొసరు వారోసులు ఇప్పుడు రంగంలోకి వస్తున్నారు. టీ కొట్టు కోసం అద్దెకు తీసుకున్న నెల రామారావుకు స్థలం యజమాని ఖాళీ చేయమని బతిమాలిన పట్టించుకోలేదని ప్రచారం జరుగుతుంది స్థలం యజమాని మృతిచెందినట్టు ఒకరు షికారు చేయడంతో కోట్లు విలువైన ఆస్తిని సొంతం చేసుకునేందుకు అనేకమంది ప్రయత్నాలు చేశారు అందులో మొదటికి వ్యక్తి ప్రభుత్వ ఐటిఐ లో పనిచేస్తూ ప్రైవేటుగా మున్సిపాలిటీ ఫోన్లో ఇచ్చే వి వెంకటరావు అని తెలిసింది ఈ స్థలానికి వారసులు ఎవరూ లేరని తెలుసుకొని నెయ్యిల రామారావును అక్కడ నుంచి ఖాళీ చేయించాలని టీ కొట్టు వద్దకు వెళ్లి గొడవపడ్డారని తెలుస్తుంది. దీంతో రామారావు కుమారుడు రాజుకు పరిచయం ఉన్న కొందరు పెద్దలు వద్దకు వెళ్లి వెంకటరావు తమను బెదిరిస్తున్న విషయాన్ని చెప్పినట్లు తెలుస్తుంది దీనికి సమాంతరంగా వెంకటరావు మరో నగరంలోని బంగారు వ్యాపారం వద్దకు వెళ్లి బేరం పెట్టినట్లు తెలిసింది ఇందులో భాగంగానే ఖరగ్పూర్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్న మందస మండలం వరదరాజపురానికి చెందిన యు మన్మథరావు ను తెరపైకి తీసుకువచ్చి సదురు స్థలానికి వారసుడిగా పరిచయం చేశారు మన్మథరావు తన వద్ద ఉన్న 1968 నాటి డాక్యుమెంట్ 25 08/68 నుతీసుకువచ్చి బంగారం వ్యాపారికి ఇచ్చినట్లు తెలుస్తోంది దీంతో బంగారం వ్యాపారి తెరవెనుక ఉండి మన్మథరావు వద్ద ఉన్న డాక్యుమెంట్తో కౌన్సిలర్ ద్వారా బుజ్జి కి 80 లక్షలకు సర్వేనెంబర్ 225/1లోఉన్న స్థలాన్ని విక్రయించారు 80 లక్షలు పది లక్షలు చెక్కు రూపంలో 3. 50lలక్షలు నగదు రూపంలో అందించినట్టు తెలిసింది మిగతా




మొత్తం వివాదం పూర్తిస్థాయిలో తొలగని తర్వాత ఇవ్వడానికి బంగారం వ్యాపారి శివానంద సమక్షంలో అంగీకారం కుదిరినట్టు తెలిసింది బోర బుజ్జి ఇచ్చిన 10 లక్షల చెక్కు బౌన్స్ అయినట్లు విశ్వాసనీయ సమాచారం వాస్తవంగా మన్మధరావు వద్ద ఉన్న 1968 నాటి డాక్యుమెంట్ ప్రకారం సర్వేనెంబర్ 225/1 లో ఆ స్థలాన్ని పలాస కు చెందిన దేవరకొండ జగన్నాధమ్మ నుంచి కొనుగోలు చేసినట్టు ఉంది ఆమెకు ఈ స్థలం ఏ విధంగా సంక్రమించిందో ఎక్కడ ప్రస్తావించలేదు పోరా బుజ్జి కొనుగోలు చేసినట్టు చెబుతున్న స్థలానికి వివాదాస్పద స్థలానికి మధ్య జిటి రోడ్ ఉంది వివాదాస్పద స్థలం శ్రీనివాస లాడ్జి వైపు ఉండగా బోరా బుజ్జి కొనుగోలు చేసిన స్థలం శ్రీనివాస లాడ్జి కు ఎదురుగా ఉన్న రోడ్లో ఉంది అయితే ఈ స్థలానికి హద్దులు ఒక్కటే కావడంతో వివాదాస్పద స్థలాన్ని కొనుగోలు చేసినట్టు చెబుతున్నారు

ప్రజాభూమి


# కాలువగట్ల సుందరీ కరణతో కాలుష్య నియంత్రణ

## పురపాలక కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



కాలువగట్ల సుందరీకరణతో ఒకవైపు కాలుష్యాన్ని నియంత్రించటమే కాకుండా కాలువ ఒడ్డున ప్రజలకు ఆహ్లాదకరమైన పార్క్ ఏరియా కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ కెనాల్ బండ్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరాన్ని అత్యంత సుందరంగా మార్చేందుకు, కాలుష్య నియంత్రణకు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు బందర్ కాలువ, ఏలూరు కాలువ గట్ల సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకురమ్మని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న స్థలాలలో , ఎంతో అందంగా మొక్కలతో నింపటమే కాకుండా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు వాకింగ్ ట్రాక్, సిట్టింగ్ ఏరియా, ప్లే ఐటమ్స్, తో 3.3 కోట్ల రూపాయలతో మూడు కిలోమీటర్ల బందర్ కాలువ గట్లను, 2 కోట్ల రూపాయలతో రెండు కిలోమీటర్ల ఏలూరు కలవగట్లను, 15 వ ఆర్థిక సంఘం నిధులతో సుందరీకరణ పనులు చేపట్టారని తెలిపారుఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జి మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) లతా, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ విత్ డ్రా చేసుకున్న స్వామి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సత్తిరాజు ఎస్.వి.యు.వి.ఆర్.ఎస్. స్వామి పోటీ నుండి వైదొలిగారు. గురువారం ఏలూరు కలెక్టరేట్లో స్వామి నామినేషన్ విత్ డ్రా చేసుకున్నారు. ఎమ్మెల్సీ పోటీ నుండి వైదొలగి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా పని చేయాలని టిడిపి అధిష్టానం కోరడంతో స్వామి ఈ నిర్ణయం తీసుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ కోసం గత నాలుగు నెలలుగా స్వామి ఉభయ గోదావరి జిల్లాలలో విస్తృతంగా పర్యటించారు. స్వామి వృత్తిరీత్యా న్యాయవాది కావడంతో వివిధ బార్ అసోసియేషన్ల మద్దతు కూడగట్టారు. బ్రాహ్మణ సామాజిక వర్గం నుండి కూడా స్వామికి పెద్ద ఎత్తున ఆదరణ లభించింది. ఎన్నికలలో స్వామి సర్వశక్తులు కూడగట్టుకుంటున్న తరుణంలో టిడిపి నుండి ఆహ్వానం రావడంతో తెలుగుదేశం అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా స్వామి పోటీ నుండి విరమించుకున్నారు. టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, బిజెపి నాయకులు ఉపద్రష్ట నాగార్జున వెంట ఉండి స్వామితో విత్ డ్రా చేయించారు.

# శ్రీనివాసమంగాపురంలో వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం..!





ప్రజా భూమి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం గురువారం వేడుకగా జరిగింది. ఫిబ్రవరి 18 నుండి 26వ తేదీ వరకు ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 6.30 నుండి 10.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.

2 పరదాలు విరాళం :ఈ సందర్భంగా తిరుపతికి చెందిన పరదాల మణి రెండు పరదాలు, రెండు కురాళాలను ఆలయానికి విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మీ, ఏఈవోగోపీనాథ్, ఆలయ అర్చకులు నారాయణ చార్యులు, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, ఇతర అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 17వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ప్రతి రోజూ వాహన సేవలు ఉదయం 8 – 9 గం.ల మధ్య, రాత్రి 7 – 8 గం.ల మధ్య జరుగనున్నాయి. 23వ తేదీన సాయంత్రం 4 – 5 గం.ల మధ్య స్వర్ణ రథం, 25వ తేదీన ఉదయం 8.40 – 9.40 గం.ల మధ్యన రథోత్సవం, 26వ తేదీన ఉదయం 10 – 10.20 గం.ల మధ్య చక్రస్నానం జరుగనుంది.

# మహాశివరాత్రి మహోత్సవ వేడుకలకు గోడపత్రికలు ఆవిష్కరణ


ప్రజా భూమి, తిరుచానూరు



ఈ నెల 26 మహాశివరాత్రి పర్వదినాన్ని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో తిరుచానూరు కొట్రమంగళం రోడ్డు స్వర్ణముఖి నది తీరాన అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు సంబంధించిన గోడపత్రికలను గురువారం తిరుపతి నేరేలమ్మ ఆలయం వద్ద ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున ఉదయం గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభమై గడి గడియకు పూజలు అభిషేకాలు జరుగుతాయని భక్తుల కోలాటాలు చెక్కభజనలు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు ప్రజలందరూ విచ్చేసి పరమశివుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ, బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్,బిజెపి తూర్పు మండల ప్రధాన కార్యదర్శి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బిజెపి నాయకులు కళ్యాణి,విద్వాన్ కస్పా పద్మనాభన్, వినాయక సాగర్ సంకల్ప వరసిద్ధి వినాయక స్వామి ధర్మకర్త కొండే చెంగారెడ్డి, ప్రధాన అర్చకులు పురోహితుడు సురేష్ స్వామి, ప్రముఖ గాయకులు తిరుపతి ఆది గురు స్వామి, సాయి కృష్ణ, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# జెఇఇలో ఆచార్య విజయదుందుభి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ నగరంలోని ఆచార్య విద్యార్థులు జెఇఇ మెయిన్స్‌లో విజయదుందుభి మోగించారని కాలేజ్ డైరెక్టర్ పివిడి.ప్రసాద్ తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ విద్యార్థులు పర్సంటైల్‌లో డి.రాజేష్(98.41), కె.హేమంత్ (91.7) సాధించారని వివరించారు. కళాశాలను స్థాపించిన రెండేళ్ల కాలంలోనే తమ విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారని అన్నారు. తమ కళాశాల నుంచి 90కి పైగా పర్సంటేజ్‌ను నలుగురు సాధించారని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ర్యాంకులు సాధిస్తామని, మంచి భవిష్యత్‌ను విద్యార్థులకు అందించేందుకు మరింతగా దృష్టి సారిస్తామని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు, వారి తల్లీదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

# ఎన్నికల కోడ్ అమల్లో అప్రమత్తంగా ఉండాలి.. ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనియాలి

**- నిష్పక్షపాతం, నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్తర్తించాలి**

**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ ఈ నెల 27న జరుగుతుందని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ)ని నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా అమలుచేయడంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య హాల్‌లో ఎంసీసీతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ (ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీ), వీడియో సర్వైలెన్స్ టీమ్స్ (వీఎస్‌టీ), వీడియో వ్యూయింగ్ టీమ్స్ (వీవీటీ) సమావేశం జరిగింది. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు సరళితో పాటు ఫిర్యాదుల పరిష్కారం, రిపోర్టింగ్ మేనేజ్మెంట్, ఎలక్షన్ సీజర్స్ తదితరాలతో పాటు ఇకపైనా కోడ్ పటిష్ట అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. నగదు, మద్యం, విలువైన లోహాలు తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో 11 చెక్‌పోస్టుల సిబ్బంది, 24 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 11 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. పోలీస్, ఎక్సైజ్, ఐటీ, ఫారెస్ట్, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రత్యేక బృందాలు ప్రతిరోజు జిల్లాస్థాయి నోడల్ అధికారికి నిర్దేశ ఫార్మాట్లలో నివేదికలు పంపించాల్సి ఉంటుందన్నారు. జిల్లాస్థాయి కాల్ సెంటర్‌కు వచ్చే ఫిర్యాదులు పైనా త్వరితగతిన క్షేత్రస్థాయి బృందాలు స్పందించాల్సిన అవసరముందన్నారు. చెక్‌పోస్టుల వద్ద ఉండే స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవైపు నియమ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూనే మరోవైపు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు సమావేశంలో డీఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.లక్ష్మీ నరసింహం, ఎంసీసీ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణంలో మార్పులు తీర ప్రాంతాలకు ముప్పు :ప్రిన్సిపల్ తిరుపణ్యం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





వాతావరణంలో వస్తున్న మార్పులు వలన సముద్ర మట్టం పెరుగుతుందని, తద్వారా తీర ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు పిఠాపురం మహారాజా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.వి.తిరుపాణ్యం. కాకినాడ పి.ఆర్. కళాశాలలో గురువారం రేడియో అల 90.8 ఎఫ్.ఎం ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా రేడియో అల 90.8 ఎఫ్.ఎం, కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ల సంయుక్త ఆధ్వర్యంలో రేడియో – వాతావరణ మార్పు అనే అంశంపై సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరుపాణ్యం మాట్లాడుతూ వాతావరణం వేడెక్కడం కారణంగా మంచు కొండలు కరిగి సముద్ర మట్టాలు పెరగడం తీర ప్రాంతాలకు పెనుముప్పును కలిగించే ప్రమాదం ఉందన్నారు. వాతావరణ మార్పులను నియంత్రించడానికి చేపట్టాల్సిన జాగ్రత్తలను డాక్టర్ తిరుపాణ్యం వివరించారు.ఆలివ్ రిడ్లే తాబేళ్ళు సంతానోత్పత్తి కాలంలో తీర ప్రాంతం నుండి ఐదు కిలోమీటర్ల మేర చేపల వేట చెయ్యరాదనే నిబంధన ఉన్నప్పటికి మత్స్య కారులు నిబంధనలు పాటించకపోవడం వలన తాబేళ్ళు మృత్యువాత పడుతున్నాయని, జీవ వైవిధ్యం దెబ్బతింటుందని కోరింగ్ వైల్డ్ లైఫ్ సాంక్చురీ బీట్ ఆఫీసర్ కె.మహేష్ ఆవేదన వ్యక్తం చేసారు. కాకినాడ నగర వాసులకు ప్రకృతి ప్రసాదించిన వరం హోప్ ఐలాండ్, కోరింగ మడ అడవులని చెప్పారు మహేష్. ఈ రెండు సహజ సిద్ధంగా ఏర్పడి సముద్ర ముప్పునుండి కాకినాడ తీర ప్రాంతానికి రక్షణ కవచంగా కాపాడుతున్నాయని తెలిపారు. రేడియో అల 90.8 ఎఫ్.ఎం స్టేషన్ డైరెక్టర్ ఎం.సత్య మాట్లాడుతూ సూర్య కిరణాలు, గాలి, మరియు జీవవాయు వంటి పునరుత్పత్తి శక్తులపై ఆధారపడడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. సౌర విద్యుత్ ను తయారు చెయ్యడం ద్వారా బొగ్గు, ఆయిల్, నీటి వినియోగాన్ని తగ్గించడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించవచ్చని తెలిపారు. బర్డ్ కన్జర్వేషనిస్ట్ కె.మృత్యుంజయరావు మాట్లాడుతూ సాంప్రదాయేతర ఇందన వనరుల పేరిట స్థాపిస్తున్న పరిశ్రమల వలన అరుదైన కొన్ని పక్షుజాతులకు ఆవాశాలు లేక అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.

సదస్సు అనంతరం ప్రపంచ రేడియో దినోత్సవాన్ని పురస్కరించుకుని బొటానికల్ గార్డెన్ లో అతిథులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాలలో మల్లిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎం.వి.ఆర్.ఫణీంద్ర, డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ విభాగా అధిపతి సిహెచ్. వెన్నెల, డాక్టర్ సోమరాజు, డిపార్ట్మెంట్ ఆఫ్ జర్నలిజం విభాగ అధిపతి డాక్టర్ శ్రీనివాస రావు, అశోక్ కుమార్, రక్షణ రాజు పుష్పలత, ప్రతిబా గ్రేస్, సౌజన్య, శ్వేత, సామాజిక కార్యకర్త అల్లూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు -జిల్లా కలెక్టర్ షణ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




తూర్పు, పశ్చిమ గోదావరి శాసన మండలి పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలియజేశారు.గురువారం మద్యాహ్నం ఏలూరు కలెక్టరేట్ నుండి తూర్పు, పశ్చిమ గోదావరి శాసన మండలి పట్టభద్రుల నియోజక వర్గ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, నియోజక వర్గ పరిధిలోని 6 జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. ఆయా జిల్లాలో ఈ ఎన్నిక నిర్వహణకు పోలింగ్ అధికారులు, సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ల నియామకం, వారికి శిక్షణ, ఎంసిసి అమలు పర్యవేక్షణ అధికారులు, స్క్వాడ్ల నియామకం, బందోబస్తు ఏర్పాట్లు తదితర అంశాలను ఆమె కలెక్టర్లు, ఎస్పిలను అడిగి తెలుసుకున్నారు. కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలు నుండి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పి జి.బిందు మాధవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లాలో పట్టభద్రుల ఎన్నిక నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివరిస్తూ జిల్లాలోని 2 రెవెన్యూ డివిజన్లు, 21 మండల పరిధిలో 70,540 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 42,463 మంది పురుషులు, 28,072 మంది మహిళలు, 5 గురు ట్రాన్స్ జెండర్లు ఉన్నరని తెలియజేసారు. వీరి కొరకు 96 పోలింగ్ స్టేషన్లు, 2 ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్లు వెరసి 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 67 పోలింగ్ కేంద్రాలు కాకినాడ డివిజన్ లోను, 31 కేంద్రాలు పెద్దాపురం డివిజన్ లోను ఉన్నాయని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు 25 శాతం రిజర్వుతో కలిపి 123 మంది పిఓలు, 123 మంది ఏపిఓలు, 246 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని, 123 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని తెలియజేసారు. పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు ఈ నెల 14, 20 తేదిలలోను, ఓపిఓలకు ఈ నెల 21న, మైక్రో అబ్జర్వర్లకు 22వ తేదీన కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో శిక్షణ ఏర్పాటు చేసామన్నారు. ఈ నెల 26 కాకినాడ డివిజన్ కు మెక్లారిన్ హెస్కూల్ లోను, పెద్దాపురం డివిజన్ కు పెద్దాపురం ఆర్డిఓ కార్యాలయంలోను ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 27వ తేదీన కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో రిసెప్షన్ సెంటరు, ఇంటర్మీడియేట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 98 పోలింగ్ కేంద్రాలను 21 జోన్లు, రూట్లుగా విభజించి 21 మంది రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. ఎన్నిక నిర్వహణకు 20 శాతం రిజర్వుతో కలిపి 216 బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని, 10 శాతం రిజర్వుతో కలిపి 78,100 బ్యాలెట్ పేపర్లు అవసరమని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణకు మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో 29 ఎంసిసి టీములు ఏర్పాటు చేసామని, జడ్ పి సిఈఓ ను నోడల్ అధికారిగా నియమించామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లోను, డివిజన్ స్థాయిలో ఆర్డిఓ కార్యాలయాలలోను ఎన్నికల కంట్రోలు రూమ్లు, డిఐపిఆర్ఓ నోడల్ అధికారిగా మీడియా సమాచార కేంద్రం ఏర్పాటు చేసామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించి యంసిసి పటిష్ట అమలుకు సహకారం కోరామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు, పోలింగ్ టీములకు కనీస సదుపాయాలు ఉండేలా చర్యలు గైకొన్నామని కలెక్టర్ షణ్మోహన్ ఎన్నికల పరిశీలకులకు తెలియజేసారు.

కాకినాడ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ప్రణాళికతో ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు లేవని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, శివరాత్రి ఏర్పాట్లు ఒకేసారి చేపట్టవలసి ఉన్నందున సిబ్బంది కొరత లేకుండా ఏపిఎస్పి బలగాల సహకారాన్ని తీసుకునేందుకు అనుమతి కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి మనీష్ పాటిల్ దేవరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి, ఏఆర్ఓ జె.వెంకట్రావు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.జగన్నాధం పాల్గొన్నారు.

# ఎల్ అండ్ టి, మోహన్ బాబు యూనివర్సిటీ - ఎంఓయు

ప్రజాభూమి,చంద్రగిరి:





అకడమిక్ ఎక్సలెన్స్ దిగ్గజం మోహన్ బాబు యూనివర్సిటీ మరియు పారిశ్రామిక దిగ్గజం ఎల్ అండ్ టి కలిసి "ఎడ్యుకేట్ ఇండియా" థీమ్ ను అనుసరించి ఎంఓయు ను కుదుర్చుకున్నారు. గురువారం నాడు ఎల్ అండ్ టి కాలేజ్ కనెక్ట్ అధిపతి ఫెబిన్, మోహన్ బాబు యూనివర్సిటీ ని సందర్శించి ఎడ్యుకేట్ ఇండియా ఆవశ్యకత ను విద్యార్థులకు విశదీకరించారు. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఈ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి మాట్లాడుతూ, మోహన్ బాబు యూనివర్సిటీ నందు విద్యార్థులకు కావలిసిన అన్ని సదుపాయాలను ఇండస్ట్రీ అవసరాలకు తదనుగుణంగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. విద్యార్థులు ఈ ఇండస్ట్రీ స్టాండర్డ్ సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు ప్రొవొస్ట్ ప్రొఫెసర్ నాగరాజ్ రామరావ్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కరుణాకరన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సారథి, డీన్లు, విభాగాధిపతులు మరియు పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ ఒప్పందం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# దేశాభివృద్ధిలో రేడియో కీలక పాత్ర

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రభుత్వ ఆధీనంలో నడిచే రేడియో దేశ సమగ్రతకు, అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ శిరీష పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రేడియో దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంతి వేగం పౌనః పున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయడం ద్వారా తీగల ఆధారం లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేసే సాధనాన్ని రేడియో అంటామన్నారు. ప్రతిఏటా ఫిబ్రవరి 13న ప్రపంచ రేడియో దినోత్సవం గా జరుపుకుంటామన్నారు. వయోజన విద్య, మహిళాభ్యుదయం, కార్మిక విద్యా ప్రచారం, పిల్లల అభిరుచులను అభివృద్ధి పరచడం, వ్యవసాయ విషయాలను రైతులకు చెప్పడం, వినోదం... ఇలా ఎన్నో అంశాలను, సమాచారాన్ని రేడియో అందిస్తుందని శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, రాజా, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామ భక్తులకు భోజన వితరణ

ప్రజాభూమి , జీలుగుమిల్లి



కాకినాడ నుంచి శ్రీరామ దివ్య రథోత్సవ పాద యాత్ర భద్రాచలం శ్రీ సీతారామ చంద్రులు యొక్క సన్నిధికి చేరుకోవడానికి 300 మంది పైగా శ్రీరామ భక్తులు పాదయాత్ర చేసుకుంటూ లక్ష్మీపురం ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద కు చేరుకున్నారు. లక్ష్మీపురం గ్రామ పెద్దలు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో భోజన ప్రసాదము పాదయాత్రీకులకు ఏర్పాటు చేశారు.ఈ రథోత్సవం కూడా శ్రీశ్రీశ్రీ వాసుదేవ గురు స్వామిజి వస్తున్నారు. ప్రజలలో ధార్మిక చైతన్యం కోసం, లోకకళ్యాణార్థంచేస్తున్నారు. మధ్యాహ్నం అక్కడ భోజనాలు అయిన వెంటనే. జీలుగుమిల్లి గ్రామ పెద్దలు కక్కిరాల అప్పారావు ఇంటికి వద్ద మధ్యాహ్నం చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. జీలుగుమిల్లి మీదుగా అశ్వరావుపేట నుంచి భద్రాచలం చేరుకుంటారు.



# కన్నులపండువగా వీరభద్రుడి రథోత్సవం

ప్రజా భూమి, కామవరపుకోట

కామవరపుకోటలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి రథోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. వేలాది మంది భక్త జనసందోహం మధ్య గురువారం మధ్యాహ్నం రథోత్సవం ప్రారంభమైంది. విచిత్ర వేషధారణలతో పాటు కాళికామాత, భేతాల నృత్యాలు.. శివపార్వతుల వేషధారణలతో పాటు కోలాటాలతో రథోత్సవం సందడితో కొనసాగింది. తడికలపూడి ఎస్సై చెన్నారావు నేతృత్వంలో.. సీసీ కెమేరాల పర్యవేక్షణలో.. డ్రోన్ కెమేరా పర్యవేక్షణలో నిఘా నీడలో రథోత్సవం నిర్వహించారు.

## డయాలసిస్ మిషన్లు ఏర్పాటు చేయనున్న బౌ అండ్ యారో సంస్థ. ట్రైకార్ చైర్మన్ బొరగంశ్రీనివాసులు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



బౌ అండ్ యారో స్వచ్ఛంద సంస్థ ద్వారా రాష్ట్రంలోని ఐటీడీఏ ల పరిధిలో గల ఏజెన్సీ మండలాలలో డయాలసిస్ మిషన్లు ఏర్పాటు చేయనున్నట్టు ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. బౌ అండ్ యారో సంస్థ సభ్యులు గురువారం ట్రై కార్ చైర్మన్ ను క్యాంపు వద్ద కలిసి, చర్చించారు. సంస్థ సభ్యులు తమ సంస్థ ద్వారా డయాలసిస్ మిషిన్లు ఉచితంగా ఏర్పాటు చేయడంపై సంసిద్ధత వ్యక్తం చేశారు. దీనికోసం ట్రైకార్ నుండి ఐటీడీఏ ల నుండి సహకారం కోరుతూ, తదితర వివరాలను ట్రైకార్ చైర్మన్ శ్రీనివాసులుకు వివరించారు. దీనిపై స్పందించిన బొరగం మారు మూల ఏజెన్సీ ప్రాంతాల్లో డయాలసిస్ మిషన్లను ఏర్పాటు చేద్దామని, దీనికి కావాల్సిన ప్రణాళికలు తయారు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బౌ అండ్ యారో సంస్థ వైస్ చైర్మన్ మనోజ్ , శబరిష్, సభ్యులు పాల్గొన్నారు.

## రాజు గద్దెల మీదకు చేరుకున్న గుబ్బల మంగమ్మ తల్లి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మాఘశుద్ధ పౌర్ణమి ఆదివాసి జాతర మహోత్సవాల సందర్భంగా గుబ్బల మంగమ్మ తల్లి కామవరం లోని రాజు గద్దెల మీదకు చేరుకుంది. మండలంలోని కామవరంలో జరుగుతున్న శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి, శ్రీ దుర్గమ్మ తల్లి, శ్రీ నాగ దుర్గ తల్లి, శ్రీ గద్దె రాజుల జాతర రెండవ రోజు గురువారం ఉదయం 6:30 నుండి విశేష సర్వమంత్ర పూజా కార్యక్రమం, 9 గంటల నుండి ఆదివాసి సంబరాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు కామవరం నుండి గోగులపూడి శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి సన్నిధికి వెళ్లి, డోలు, సన్నాయి మేళాలతో, అలంకరించిన నెమలి పాన్పుపై గుబ్బల మంగమ్మ తల్లి స్థానము నుండి కామవరం వరకు ఊరేగింపుగా రాజు గద్దెల మీదకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమాలు ఆదివాసి గిరిజన సంప్రదాయాలతో, కన్నుల పండువగా జరిపించారు. ఈ జాతర మహోత్సవ కార్యక్రమాలలో స్థానిక భక్తులతో పాటు, దూర ప్రాంతాల నుండి గుబ్బల మంగమ్మ తల్లి దర్శనానికి వచ్చిన భక్తులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమాలను ఆలయ పీఠాధిపతి వర్సా పుల్లారావు, కమిటీ సభ్యులు కొర్స రాంబాబు, మొడియం రమేష్, వర్సా జితేంద్ర, గోగుల రవి, పూనెం పాపమ్మ, తెల్లం శైలు, కరకాల రాజమ్మ,పర్యవేక్షించారు

## దువ్యంగుల ధ్రువపత్రాల రీ వెరిఫికేషన్ చింతూరు లో చేపట్టాలి ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ



ప్రజా భూమి ఎటపాక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా పింఛన్ పొందుతున్న వికలాంగుల రీ వెరిఫికేషన్ చింతూరు లోనే చేప ట్టా లని గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లడుతూ దివ్యంగుల ధ్రువ పాత్రల రీ వెరిఫికేషన్ కోసం వారిని పాడేరు, రంపచోడవరం ఆసుపత్రులకు లకు వెళ్లాలని తేదీలు ఇస్తున్నారని, జిల్లా కేంద్రానికి, డివిజన్ కేంద్రాల్లో కి వెళ్ళాలంటే సుమారు, 400 కిలో మీటర్లు వెళ్ళవలసి వస్తుందని, అందుకు చాలా ఖర్చు తో కూడినదని, అంతేకాకుండా రవాణా సౌకర్యం కుడా సరిగ్గా లేకుండా పోయిందన్నారు.అంత దూరం వెళ్లడానికి దివ్యంగులు ఇబ్బంది పడుతున్నారు కావున వీరందరిని చింతూరు లో స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వారిని చింతూరు లోనే రీ వెరిఫికేషన్ చేసుకునే విదంగా చూడాలన్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రంపచోడవరం జిల్లా కానీ, ఈ నాలుగు మండలాలకు కలిపి ఒక ప్రత్యేక జిల్లా నీ చేయాలని డిమాండ్ చేశారు.

## అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్ఎంపి వైద్యునికి ఆర్థిక సాయం.

ప్రజాభూమి, వి.ఆర్.పురం



కూనవరం మండలం కాచవరం గ్రామానికి చెందిన కాచవరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచి లక్ష్మీకాంతం భర్త గ్రామీణ వైద్యుడు( ఆర్ఎంపి ) తాత బాలయోగి (54) తీవ్రమైన కాలేయ వ్యాధి (లివర్ సిర్రోసిస్)తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆరకు పార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, తుంగల బ్రదర్స్, భద్రాచలం హాస్పటల్లో చికిత్స పొందుతున్న ఆయనను తిలకించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుడు తాత బాలయోగి చాలా మంచి హస్తవాసిగల సీనియర్ వైద్యుడని, ఆయన లివర్ సిర్రోసిస్ వ్యాధితో అనారోగ్యానికి గురికావడం చాలా బాధాకరమని, వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రాదిస్తున్నామని వారు అన్నారు.

# ఏపీలో బర్డ్ ఫ్లూ విజృంభణ.. ఓ వ్యక్తికి పాజిటివ్!

### తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో వాహనాలు మళ్ళిస్తున్న అధికారులు

### వ్యాధి ప్రబలకుండా విస్తృతమైన ఏర్పాట్లు

ప్రజాభూమి ,ఏలూరు

సరిహద్దు ప్రాంతంలోని తెలంగాణ అధికారులు ఆంధ్ర ప్రాంతపు వాహనాలను వెనుకకు మరలిస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఆటంకాలు ఎదుర్కొం టున్నారు. ఏపీలో బర్డ్ ఫ్లూ విజృంభణ తీవ్ర కలకలం సృష్టిస్తోంది.తాజాగా ఏలూరు జిల్లాలో మనిషికి కూడా బర్డ్ ఫ్లూ సోకడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. టెస్టుల్లో ఓ వ్యక్తికి బర్డ్ ఫ్లూ పాజిటివ్గా నమోదు కావడంతో జిల్లా వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లాలోని ఉంగుటూరు మండలంలో కోళ్ల ఫామ్ కు దగ్గరలో ఉంటున్న వ్యక్తికి బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించాయి. దీంతో, అతడికి టెస్టులు నిర్వహించారు. ఈ క్రమంలో సదరు వ్యక్తికి బర్డ్ ఫ్లూ పాజిటివ్ తేలింది. ఈ క్రమంలో వైద్యశాఖ అధికారులు అక్కడ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖ అధికారిని డాక్టర్ మాలిని మాట్లాడుతూ.. జిల్లాలో ఓ వ్యక్తిని బర్డ్ ఫ్లూ పాజిటివ్గా నిర్ధారణ అయ్యింది. ఇక్కడ తొలి కేసు నమోదైంది. దీంతో, కేసు నమోదైన ప్రాంతంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాం. బర్డ్ ఫ్లూ సోకిన వారికి చికిత్స అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. బర్డ్ ఫ్లూ పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని తెలిపారు.మరోవైపు..




ఏలూరులోని బాదంపూడిలో కిలోమీటర్ మేర ఇన్ఫెక్టెడ్ జోన్గా అధికారులు ప్రకటించారు. 10 కిలోమీటర్ల వరకు సర్వే లెన్స్ జోన్లుగా విధించారు. ఇన్ఫెక్టెడ్ జోన్లో ఉన్న కమర్షియల్ ఫార్మ్ కోళ్లను, నాటు కోళ్లను పూర్తిగా కిల్లింగ్ చేసి ఖననం చేయాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఉత్తర్వుల్లో తెలిపారు. ఏలూరు జిల్లా పశు సంవర్ధన కార్యాలయంలో 24x7 కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఫోన్ నెంబర్ 9966779943 ఇచ్చారు. బర్డ్స్ ఎక్కడ చనిపోతున్నా సమాచారాన్ని అందించాలని హై అలర్ట్ జారీ చేశారు.

ఇదిలా ఉండగా.. తూర్పుగోదావరి జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలంతో కానూరు అగ్రహారంలో చికెన్ షాపులను మూసివేశారు. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ గుడ్ల అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ఇక, భారీగా తగ్గిన చికెన్, కోడిగుడ్ల వినియోగం తగ్గిపోయింది. దీంతో, పౌల్ట్రీ యజమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## నిర్వాసితులకు న్యాయం చేయాలి: మంత్రి రామానాయుడుని కోరిన టిడిపి అధ్యక్షుడు అమరవరపు అశోక్

ప్రజా భూమి, వేలేరుపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని గురువారం విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వేలేరుపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితుల సమస్యలపై కలసి వారికి నిర్వాసితుల యొక్క సమస్యలను వివరించి వినతి పత్రం అందజేయడం జరిగింది. 1.2017 జూన్ నెలలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కొరకు అవార్డు ఎంక్వయిరీ జరిగి అవార్డు పాసై ఆర్ అండ్ ఆర్ వ్యక్తిగత కుటుంబ ప్యాకేజి లో, పేరు ఖరారు కాబడినటువంటి వారిని, అవార్డు పాసై ఆ తరువాత చనిపోయిన వారికి ప్యాకేజి చెల్లించకుండా గత వైసీపీ ప్రభుత్వములో అధికారులు షుమారు 350 మందికి కేవలం, మా వేలేరుపాడు మండలం లోనే టీడీపీ సానుభూతిపరులని, వాలంటీరు వ్యవస్థ ద్వారా గుర్తించి ,350 మందికి పైగా ప్యాకేజి చెల్లించకుండా, వారికి ఎవరూ వారసులు లేరు అని తప్పుడు సమాచారం ఇచ్చి చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించకుండా అవార్డు పాసై వారసులు ఉన్నా కానీ ఎటువంటి ఎంక్వయిరీ చేయకుండా వారికి ఎవరు వారసులు లేరని, అట్టి వారికి ప్యాకేజి చెల్లించవలసిన అవసరం లేదని తప్పుడు సమాచారం ఇవ్వడంతో వారికి బిల్లు పెట్టకుండా ప్రభుత్వానికి రిటర్న్ చేసినారు. కావున అట్టి నిర్వాసిత కుటుంబాలకు మన కూటమి ప్రభుత్వం విచారణ జరిపి న్యాయం చేస్తుందని నిర్వాసితులు భావిస్తున్నారు.
2. 2017 జూన్ నెలలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కొరకు అవార్డు ఎంక్వయిరీ జరిగినది అప్పటి మన కూటమి ప్రభుత్వములో కాంటూరు లెవెల్ తోటి సంబంధం లేకుండా సర్వే జరిపి అందరిని అవార్డు ఇంక్విరీకి పిలిపించి అవార్డు ఎంక్వయిరీ జరిపినారు కానీ కొన్ని పరిస్థితుల వలన భూటకపు వాగ్దానాలతో, అధికారంలోకి వచినటువంటి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా 41 మరియు 45 కాంటూరు లెవెల్ అని బేధాలు సృష్టించి కేంద్ర ప్రభుత్వాన్నీ మరియు రాష్ట్ర ప్రజలని తప్పు దోవ పట్టించి, పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసినటువంటి నిర్వాసితులను మోసం చేసి, కేవలం 41కాంటూరు పరిధిలోకే కేంద్రం కట్టుబడి ఉంది అని అందరిని నమ్మించి. నిర్వాసితుల గొంతు కోసింది, కానీ




ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం పై నిర్వాసితులకు అపారమైన నమ్మకం ఉన్నందున తమరు మన కూటమి ప్రభుత్వముతో మరియు కేంద్ర ప్రభుత్వముతో చర్చలు జరిపి మిగిలిన నిర్వాసితులకు 45 కాంటూరు లెవెల్ ప్రకారం వచ్చు మిగులు భూములకు, మరియు నేటి వరకు 18 సంవత్సరాలు నిండినటువంటి యువతీ ,యువకులకు అందరిని ఆర్ అండ్ ఆర్ వ్యక్తిగత ప్యాకేజీకి అర్హులని ప్రకటిస్తూ, 2013 భూసేకరణ చట్టం క్రింద అందరికి తగు న్యాయం చేసిన తర్వాతనే వాళ్ళని ఖాళీ చేయించగలరని తమరిని వేడుకుంటూ అర్జిస్తున్నాను.

3. 2017 లో అవార్డు ఎంక్వయిరీ కొరకు వచ్చినటువంటి అప్పటి ప్రాజెక్టు అధికారి అయిన షాన్మోహన్ 18 సంవత్సరాలు నిండిన యువతులకు మీరు నిరభ్యంతరముగా వివాహము చేసుకోవొచ్చు అని బహిరంగముగా ప్రకటించినారు కానీ గత వైసీపీ ప్రభుత్వములో ఉన్నటువంటి అధికారులు అవార్డు పాసైన తరువాత వివాహము చేసుకున్న యువతులను ప్యాకేజీకి అనర్హులు అని తేల్చి మారీడ్అ ని ప్రకటించి రిజెక్టు చేసినారు కావున అటువంటి యువతులకు తగు న్యాయం ఈ కూటమి ప్రభుత్వము చేస్తుందని ప్రగాఢ విశ్వాసముతో ఉన్నారని వారికి వివరించటం జరిగింది. వారు కూడా మాట్లాడుతూ ప్రతి నిర్వాసితుడిని సంతోషపరిచే అన్ని సదుపాయాలతో కూడిన వసతులతో గృహాలు నిర్మించి వారిని తరలిస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి మరియు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయినటువంటి పోలవరం ప్రాజెక్టు కొరకు సర్వస్వము త్యాగము చేసి కట్టు బట్టలతో, పుట్టిన ఊరు వదిలి వెళ్లాలంటే ఎంత బాదో మాకు తెలిసిందేనని, కాబట్టి అటువంటి నిర్వాసితులకు గత వైసీపీ ప్రభుత్వం లో అడుగడుగున మోసమే చేసింది. కానీ కూటమి ప్రభుత్వము ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి! ఐటిడిఏ పి ఓ రాములు నాయక్



ప్రజాభూమి, వేలేరుపాడు


పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు భక్తిశ్రద్ధలతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఐటీడీఏ పీవో రాములు నాయక్ కోరారు. అందుకుగాను ఉపాధ్యాయులు తమ తమ వంతు కృషి చేయాలని సూచించారు. వెలేరుపాడు మండల ము లో గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో రాములు నాయక్ మాట్లాడుతూ , ఈ సంవత్సరం మార్చి లో పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించే విధంగా ఆయా పాట శాల అధ్యాపకులుకు తగు సూచనలు ఇచ్చామని తెలిపారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పోషక విలువలు ఉన్న భోజనం అందించాలని, ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాధి కోళ్లకి వ్యాపించడంతో చికెన్, గుడ్లు ఇవ్వకుండా, వాటి స్థానం లో స్వీట్స్, చిక్కీలు, పోషక విలువలు అధికంగా ఉన్న ఆకు కూరలు, అందించాలని,తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి దేశానికి పట్టుకొమ్మలు లాంటి వారని, వారి భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తు కూడా ఆధారపడి ఉంటుందని, అన్నారు. ప్రతి స్కూలు,హాస్టలను విజిట్ చేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటున్నానని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఆయా పాఠశాల అధ్యాపకులకుతగు సూచనలు చేయడం జరిగిందని, పరీక్షల సమయంలో పౌష్టిక ఆహారం విషయంలో శ్రద్ధ వహించాలని సూచించినట్లు తెలిపారు. హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేశానని అన్నారు. తనిఖీ సమయంలో హాస్టల్లో,స్కూలు నందు సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని పాత్రికేయ మిత్రులను కోరారు. ఈ సమావేశంలో మండల తాహసిల్దార్ డి.వి.సత్యనారాయణ,ఎంపీడీవో శ్రీహరి,ఆర్ఐ భుజంగరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# నిస్సహాయత స్థితిలో ఉన్న బాలికకు న్యాయపరమైన చర్యలు చేపట్టిన గాంధీబాబు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

అనకాపల్లి లో ఇటీవల వెలుగులోకి వచ్చిన మైనర్ బాలిక వివాహానికి సంభందించిన ఒక ఘటనకు సంబందించిన విషయంలో మాజీ బలహక్కుల కమిషన్ సభ్యులు, ఏ.ఎస్.డి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉండవల్లి గాంధీ బాబు కీలకమైన సహాయం అందించారు. నిస్సహాయత స్థితిలో ఒక బాలిక ఆపదలో ఉందని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి అందుకు కావలసిన న్యాయపరమైన చర్యలు చేపట్టారు. ఇందుకు సంభందించిన వివరాలు ఇలా వున్నాయి. ఉలుకూ పలుకూ లేకుండా కాళ్లు, చేతులు వంకర్లుపోయి కదల్లేని పరిస్థితి. 17 ఏళ్ల వయసులో ఉత్సాహంగా తిరగాల్సిన బాలిక మానసిక ఆసుపత్రిలో అచేతనంగా పడిఉంది. ప్రేమ పేరుతో వల వేసి, పెళ్లిచేసుకుని, ఆపై వ్యబిచార కూపంలోకి ఆమెను నెట్టి ప్రాణాపాయ స్థితికి తెచ్చిన ఘటన కాకినాడ జిల్లా పెద్దాపురంలో వెలుగులోకి వచ్చింది. అనకాపల్లి జిల్లాకు చెందిన బాలిక (17)కు పెద్దాపురంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన చందు అనే వ్యక్తి ప్రేమ వల విసిరాడు. మాయమాటలు నమ్మిన ఆమె ఇంటి నుంచి బయటకు వచ్చి అతని వెంట వెళ్లింది. తల్లిదండ్రులు అన్నిచోట్లా వెతికారు, న్యాయం చేయాలని అనకాపల్లి జిల్లా పోలీసులను ఆశ్రయించారు. చందుతో పాటు బాలిక ఆచూకీ కనుక్కున్న పోలీసులు వారిని ఇరు కుటుంబాల సమక్షంలో హాజరుపరిచారు. బాలిక కుటుంబీకులకు తెలియకుండా ఆ యువకుడితో పెళ్లి చేశామని చెప్పడంతో చేసేదేమీ లేకపోయింది. ఇకపై అత్తింట్లోనే ఉండాలంటూ బాలికను పెద్దాపురం తీసుకెళ్లారు. ఇక్కడే అసలు కుట్ర బయటపడింది. అత్త డబ్బు సంపాదించాలన్న ఆశతో వ్యభిచారం చేయాలంటూ బాలికను బలవంతం పెట్టింది, ప్రతిఘటించిన బాలిక కొద్దిరోజులుగా నరకం అనుభవించింది. ఇదే క్రమంలో రకరకాల మందులు ఆమెతో బలవంతంగా





మింగించినట్లు సమాచారం, పరిస్థితి అదుపు తప్పడంతో శరీరం సహకరించక కాళ్లు చేతులు వంకర్లు తిరిగి, నోట మాటరాక అపస్మారక స్థితికి చేరింది. గతేడాది డిసెంబర్ 28న బాలికను అత్తింటివారు కాకినాడలోని జీజీహెచ్లో చేర్చించారు. బాలిక తల్లిదండ్రులు చేరుకొని ఆమెను ఈనెల 10న ఆసుపత్రి నుంచి తీసుకెళ్లారు. అనకాపల్లి జిల్లాలో కొన్నాళ్లు చికిత్స చేయించినా పరిస్థితి కుదుటపడలేదు, విశాఖలోని విమ్స్ ఈనెల 20న చేర్చించారు. ఆమె మానసిక పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో తర్వాత విశాఖలోని మానసిక వైద్యశాలలో చేర్చారు. ఈ మొత్తం ఈ విషయంలో పెద్దాపురం పోలీసులు ఇందులో బాల్య వివాహ (నిషేధం) చట్టం, 2006లోని శిక్షా సెక్షన్లను విస్మరించారని, ఇది బాల్య వివాహ (నిషేధం) చట్టం, 2006 ఆ బాలికను ఉల్లంఘించినట్లు స్పష్టమైన కేసుఅని స్పష్టంగా వారు తెలిపారు. ఈ విషయమై కాకినాడ పోలీసు సూపరింటెండెంట్ను ఆ సెక్షన్ను మార్చమని కాకినాడ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్లను వివిధ శిక్షాస్మృతులను చేర్చేలా ఆదేశించాలని అభ్యర్థన ద్వారా తెలిపారు. నిబంధనలను అమలు చేయడం ద్వారా బాధిత బాలికకు తక్షణ ఆర్థిక సహాయం అందించడానికి అనకాపల్లి డైరెక్ట్ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కు తెలిపి న్యాయం చేయాలని గాంధిబాబు తమ పిర్యాదు లో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతూ ప్రతి స్పందనగా గాంధిబాబు కు గురువారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు అధికారులు అధికారికంగా అందజేశారు.

ప్రజాభూమి


## మరిడమ్మ అమ్మవారికి కుంకుమ భరిణ బహూకరణ




ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం

పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారికి తుని వాస్తవ్యులు దైవ భక్తులు దాడిశెట్టి శ్రీదేవి,శివకోటి దంపతులు 292 గ్రాముల 600 మిల్లీ గ్రాములు వెండి కుంకుమ భరిణ కెంపు (ఎర్ర) రాయి మూతతో బహుకరించారు.శ్రీ అమ్మవారి దేవస్థానమునకు సమర్పించినారు. వీరికి ఈవో విజయలక్ష్మి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

## కాకినాడ ఆర్ టీ సి కార్మికులు డిపోలో రక్తదానం



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ :

రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ ఆర్టీసీ సంస్థలో జరుగుతున్న రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా గురువారం రక్తదాన శిబిరం కాకినాడ డిపోలో జరిగింది. కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో రోటరీ బ్లడ్ బ్యాంక్, మరియు రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో 68 మంది రక్తదానం చేసి ఉన్నారు.కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసరావు స్వయంగా రక్త దానం చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిపో మేనేజర్ ఎం యు వి మనోహర్, తుని డిపో మేనేజర్ ఎం కిరణ్,అసిస్టెంట్ మేనేజర్ టీ. బాలకృష్ణ , డిపిటిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ ఎస్ .కే .యం భాషా , పిఆర్వో సిహెచ్ వెంకటరాజు, మరియు అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం పాలచర్ల గ్రామంలో బండారు సత్యారావు మరియు తోట బుజ్జి గారి అత్తయ్య గారు ఇటీవలే స్వర్గస్తులయ్యారు అని తెలిసి ఈ రోజు పాలచర్ల గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్. పరామర్శించిన వారిలో మాదారపు వీరబాబు గోకేడ ప్రసాద్,గోకేడ రమణ, రాజనాల శ్రీను,నాగేంద్ర ఇతరులు ఉన్నారు

## దళితులపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు


### ప్రభుత్వాలు దళితులను అణిచివేస్తున్నాయి



ప్రజాభూమి తుని

రాష్ట్ర డిప్యూటీ డిప్యూటీ స్పీకర్ గా ఉన్న రఘురామకృష్ణంరాజును కూటమి ప్రభుత్వం బెర్త్రాఫ్ చేయాలని ఆజిల్లాలో దళిత సంఘాలు మండిపడుతున్నాయి. ఏం చెప్పారు?ఏం చేస్తున్నారు.. ఇలాంటి త్రిబుల్ ఆర్లు మీకు కనిపించరా ముఖ్యమంత్రి గారు అంటూ చంద్రబాబు నాయుడు సైతం దళిత సంఘాల ముఖ్య నేతలు ప్రశ్నించారు.. ఇంతకీ రఘురామకృష్ణ రాజుపై దళిత సంఘాలు ఎందుకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి..రాష్ట్రంలో ఉన్నత స్థాయిలో ఉన్న దళిత ఉద్యోగిని రఘురాం కృష్ణంరాజు టార్గెట్ చేశారా ఒకసారి చూద్దాం... రాష్ట్రంలో రఘురాం కృష్ణంరాజు అంటే తెలియని వారు ఎవరు ఉండరు. ఎందుకంటే గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో గెలిచినప్పటికీ ఆయన ఎక్కువగా ప్రతిపక్ష పాత్ర పోషించారని చెప్పుకోవచ్చు. అధికారం లేనప్పటికీ అప్పటి ముఖ్యమంత్రిపై వార్ కొనసాగిస్తూనే ఉండేవారు.. అటువంటి రఘురాం కృష్ణంరాజు ప్రస్తుతం కూటమి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు ప్రస్తుతం రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ గా ఉన్నారు. ఇలాంటి తరుణంలో ఆయన ఐపీఎస్ పీవీ సునీల్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు ఆయన్ని త్రిబుల్ ఆర్ టార్గెట్ చేస్తూ వస్తున్నారు అంటూ కాకినాడ జిల్లాకు చెందిన దళిత సంఘాల ఆరోపిస్తున్నాయి.. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగిన వ్యక్తి ఐపీఎస్ పీవీ సునీల్ అని అటువంటి వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేస్తే..చూస్తూ ఊరుకోం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామంటూ ఎయిమ్స్ దళిత సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో నిరసన తెలియజేశారు. ఏం జోనల్ ఇన్చార్జ్ కులాబత్తుల దిలీప్ కుమార్ అదేవిధంగా జిల్లా అధ్యక్షులు జల్లు చిన్నబాబు జై భీమ్ మాల మహానాడు అధ్యక్షులు తంతటి కిరణ్ తదితరులు మీడియా ముఖంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి కక్ష సాధింపులు ఉండవని స్వయంగా ఈ జిల్లాకు చెందిన మంత్రి డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్ చెప్పారని కానీ ప్రస్తుతం రఘురామకృష్ణ రాజు చేస్తున్నది ఏమిటి అంటూ ప్రశ్నించారు. కేవలం దళితుడు అన్న చిన్న చూపుతో ఐపిఎస్ పీవీ సునీల్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.ఇలా దళిత ఉద్యోగులను టార్గెట్ చేసిన కృష్ణంరాజును బెర్తరఫ్ చేయాలి కూటమి ప్రభుత్వం అంటూ వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా దర్యాప్తు అనేది పివి సునీల్ పైన కాదు రఘురామ కృష్ణంరాజు పై చేయండి వేలకోట్లు దోచుకున్నాడు అంటూ ఎయిమ్స్ నేతలు ఆరోపించారు.. రానున్న రోజుల్లో రఘురామ కృష్ణంరాజుకు కచ్చితంగా బుద్ధి చెబుతామంటూ పేర్కొన్నారు మీరే దొంగలు ఇతరులను దొంగలు అనడం హాస్యాస్పదంగా ఉంది అంటూ దళిత నాయకులు కొల్లా భక్తుల దిలీప్ కుమార్ అన్నారు

## అనారోగ్యంతో విఆర్ఓ మృతి



ప్రజాభూమి, వి.ఆర్ పురం.

మండలంలోని రేకపల్లి పంచాయతీ విఆర్ఓగా విధులు నిర్వర్తిస్తున్న సుగుణ అనారోగ్యం కారణంగా గురువారం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె గతంలో కూనవరం లో వీఆర్వోగా విధులు నిర్వర్తించి ఈ మధ్యకాలంలోనే విఆర్ పురం మండలానికి బదిలీపై వచ్చారు. ఆమె వృత్తిపట్ల మండలంలోని పలువురు నాయకులు అధికారులు విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మండల తాసిల్దార్, రెవిన్యూ సిబ్బంది ఆమె ఇంటికి చేరుకొని ఆమే కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## దశరథ శ్రీరాముల కుటుంబానికి సంతాపం తెలిపిన తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం వెంగయ్యమ్మపురం గ్రామానికి చెందిన దశరథ శ్రీరాములు ఇటీవల స్వర్గస్తులైనారని తెలియడంతో ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. పరామర్శించిన వారిలోమరిసే రామకృష్ణ , అన్నాను దుర్గాప్రసాద్, కొట్టేడి నాగేశ్వరరావు, మరిశే శ్రీను, దశరథ అరుణ్, మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను,గోకేడ ప్రసాద్, గోకేడ రమణ తదితరులు జనసైనికులు పాల్గొన్నారు

## అదిగో...సమస్య....ఇదిగో...పరిష్కారం..సమస్య ఏదైనా పరిష్కరించడంలో యనమల దివ్య చొరవ బేష్



ప్రజా భూమి తుని

ప్రజా నేత యనమల దివ్య ప్రశంసలందుకుంటున్నారు ఆమె నోటీసుకు వస్తున్న సమస్యలు ఇట్టే పరిష్కార భాగ్యం కలిగించడంతో సంబందిత బాధితులు సమస్య నుంచి ఒడ్డెక్కి హ్యాపీ.. హ్యాపీ అంటున్నారు. తాజాగా పోలవరం కాల్వ నిర్వాసిత గ్రామమైన కుమ్మరిలోవ రైతుల నుంచి భూసేకరణ కింద తీసుకున్న 47 ఎకరాల భూమిని ఎమ్మెల్యే యనమల దివ్య చొరవతో తిరిగి రైతులకు ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం సుముఖత వ్యక్తం చేసింది. ఈమధ్యనే కాల్వ పనులను పునఃప్రారంభం ఇచ్చేందుకు పోలవరం అధికారులు వస్తే టీడీపీ నేత జక్కాన రాము నాయుడు నేతృత్వంలో రైతులు పనులను అడ్డగించారు. తమ సమస్యను యనమల దృష్టికి వెళ్ళింది. జిల్లా అధికారులతో యనమల చర్చించి రైతుకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈనేపథ్యంలో రాము నాయుడు నేతృత్వంలో రైతులు ప్రతినిధులు కలెక్టర్ ను కలుసు కున్నారు. సమస్యలను కలెక్టర్ ముందు ఉంచిన రైతాంగానికి కలెక్టర్ నుంచి సానుకూల స్పందన లభించింది. డపిఃగ్ కోసం తీసుకున్న 47 ఎకరాలను తిరిగి రైతులకు ఇచ్చేందుకు కలెక్టర్ సుముఖత తెలిపారని రైతు ప్రతినిధి జక్కాన రాము నాయుడు తెలిపారు. అంతే కాకుండా కాల్వ గట్టుపక్కన మట్టి కూడుకుని పోతే నష్టపోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా భూములు ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని రాము నాయుడు తెలిపారు. యనమల కృషి వల్ల కోల్పోయిన భూములు తిరిగి తమ చేతుల్లోకి వస్తుండడంతో రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు రైతులందరూ తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వచ్చిన యనమలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో జక్కాన రాము నాయుడు, పోతల రాంబాబు, గేదెల కృష్ణమూర్తి ,తొత్తడి రాంబాబు, జక్కాన రామచంద్రరావు,భోగం జమీలు,జక్కాన రంగారావు, గోవిందు అప్పలనాయుడు,జక్కాన లోవలు, నూకరాజు, సూర్య నారాయణ, తలుపులు, సత్తిబాబు,, వర్మ, తదితరులు సింగంపల్లి వెంకటరమణ,రెడ్డి అప్పారావు, దుంగల నాగేశ్వరరావు బ్రహ్మాజీ,మిరపల తాతాజీ పాల్గొన్నారు

## చేపలకు మేతగా బర్డ్ ఫ్లూ కోళ్లు....?

### తూర్పు గోదావరిలో మరో ఘటన




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

బర్డ్ ఫ్లూతో చనిపోయిన కోళ్లను జగ్గంపేట, కిర్లంపూడి, ప్రత్తిపాడు, పెద్దాపురం ఏలేశ్వరం వంటి ప్రాంతాల్లో లోని చేపల చెరువుల్లో ఉన్న చేపలకు ఆహారంగా ఇస్తున్నారు. దీంతో చేపలు తినాలా? వద్దా? అని జనాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారులు దీనిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.ఇప్పటికే గోదావరి జిల్లా ల్లో ఒక మనిషికి బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిరేట్లుగా అధికారులు గుర్తించి ప్రకటించారు. నేపథ్యంలో ఈ నేపథ్యంలో చనిపోయిన కోళ్లను కోళ్ల ఫారం లోంచి కొంతమంది వ్యక్తులు సేకరించి చాపల చెరువులలో చేపలకు వేస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి దీంతో ఆ చేపల కూడా ఈ వ్యాధి సోకి మరణాలు సంభవించవచ్చు లేదా ఆ చేపలను కింద వ్యక్తులకు బర్డ్ ఫ్లో వ్యాధి సంభవించిన సంభవించ వచ్చునని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చేపల చెరువులో పెంచే చేపలకు కుక్క మాంసం గుడ్డు మాంసం బర్డ్ ఫ్లూ వచ్చిన కోళ్ళను ఆహారముగా ఆయా చెరువుల్లో వేస్తున్నట్లుగా ప్రజలు ఆరోపిస్తున్నారు దీంతో చేపలను తినడం కూడా మనుషులకు ఆ వ్యాధి సోకే ప్రమాదం ఉన్నట్లుగా పశు వైద్యాధికారులు ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏ ఒక్కరు కూడా కోడిగుడ్డు చెరువు చేపలు కోడి మాంసం తినకూడదని అధికారులు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు. ప్రజలు తూచా తప్పకుండా అధికారులు మాట విని కోడి మాంసం కోడిగుడ్డు చెరువుల్లో పెంచే చేపలను కొన్నాళ్లు పాటు నిషేధించాలని లేనిపక్షంలో సోకే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## రెడ్ బుక్ నుంచి ఎవరో తప్పించుకోలేరు: వైసీపీ నాయకులు శిక్ష అనుభవించక తప్పదు

### మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పార్టీ ఆఫీసులో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అరాచకాలు అన్యాలు మర్డర్లు మానబంధాలు దోపిడీలు దొంగతనాలకి పార్టీ ఆఫీసులు దంసానికి పాల్పడిన వైసీపీ నాయకులు , చట్టం నుంచి ఎవరో తప్పించుకోలేరు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆఫీస్ పై దౌర్జన్యానికి పాల్పడిన వైయస్సార్సీపి మాజీ మంత్రి వల్లభనేని వంశీని హైదరాబాదులో అరెస్ట్ చేసి విజయవాడ గన్నవరం పోలీస్ స్టేషన్ తరలించారు,



గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టుపై మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ స్పందించారు, తప్పు చేసిన వైసీపీ నాయకులు ఎవరిని వదిలిపెట్టిది లేదని. ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ రాసుకున్న రెడ్ బుక్కులో ఒకటి ఒకటి వెలుగుతీడులో మొదటి చేప చిక్కింది వల్లభనేని వంశీ అన్నారు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు, నేరం చేయడం ఆ నేరం నుంచి తప్పించుకోవడానికి మరో నేరం చేయడంలో సిద్ధహస్తుడైన జగన్ బాటలో వల్లభనేని వంశీ.. టిడిపి కార్యాలయం తగలబెట్టిన నేరం నుంచి తప్పించుకోవడానికి సాక్షిని కిడ్నాప్ చేసి మరో నేరానికి పాల్పడి పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు నేరం చేసిన వాళ్ళు ఎప్పటికైనా శిక్ష అనుభవించక తప్పదు, అన్నారు మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు మొదటి రోజు విశేష పూజలు యజ్ఞాది యాగాలు నిర్వహణ.




ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి శివకేశవులు కొలువైన క్షేత్రంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, తోట సర్వారాయుడు సునీత దంపతులచే 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరుగుతున్న శివ కేశవుల ప్రతిష్ట మహెూత్సవం లో భాగంగా మొదటిరోజు వెంకటేశ్వర స్వామి వారికి శ్రీ వైఖానస భగవత్ శాస్త్ర ప్రకారముగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాసన, అకల్మష హెూమం, నవగ్రహారాధన ,యాగశాల వాస్తుశుద్ధి, ఆచార్యాది ఋత్విక్ వరుణ దీక్షాధారణ, అంకురార్పణ, యాగశాల ప్రదేశం జరిగాయి. పరమశివుడికి ఉదయం వినాయక పూజ, పుణ్యాహవాచనం, మండప పూజలు, శ్రీ రుద్రఅభిషేకం, రుద్ర సహిత చండీ హెూమం, నీరాజనా మంత్రపుష్పాలు సాయంత్రం రుద్రహెూమం, చండిహెూమం, దేవతాహెూమాలు, నిరంజనమంత్రపుష్పాలు దర్బారుసేవ, బ్రహ్మశ్రీ శ్రీమాన్ పాణింగపల్లి సత్య పవన్ కుమార్ ఆచార్యులు, కొట్ర వెంకట సూర్య కామేశ్వర శర్మ పండితుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఫిబ్రవరి 17వ తేదీ 11: 55 నిమిషాలకు శివకేశవుల ప్రతిష్టా మహెూత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివ కేశవులను దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

## : పిఠాపురం టిడిపి ఆఫీసులో రాజశేఖర్ ని గెలిపించాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుకు ట్రైనింగ్ లో వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ ఆఫీసులో రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మరియు అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పిల్లగోవిందు నారాయణ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తలకు నాయకులకు ఉపయోగ గోదావరి జిల్లా కట్టబద్రుల ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ ని పిఠాపురం నియోజకవర్గం పట్టభద్రులు అందరు కలిసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ట్రైనింగ్ క్లాసులు నాయకులకు కార్యకర్తలకు ఇవ్వడం జరిగింది.రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ మాట్లాడుతూ పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పిఠాపురం మండలం, టౌన్ మరియు యు. కొత్తపల్లి వారికీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీఎన్నికల ప్రచారం డి2డి వెళ్ళుటకు నియమించిన 30 మంది ఒకరిని వారికీ సమావేశం ఏర్పాటు చేసి వారందరికీ నియోజకవర్గ పరిశీలకులు శ్రీ.పీలా గోవింద్ నారాయణ ద్వారా ట్రైనింగ్



ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలేరు నీటి సంఘం అధ్యక్షులు సత్యనారాయణ కౌన్సిలర్. కోళ్ల బంగారు బాబు . పంపన పోయిన అన్నపూర్ణ మాజీ జెడ్పిటిసి మడికి ప్రసాదు స్టేట్ కొప్పగలమాసంఘం డైరెక్టర్ బర్లప్పారావు. కొత్త పిల్లి నీటి సంఘం అధ్యక్షులు సత్యానంద రెడ్డి సుబ్బారావు రాజు కురుప్రోలు శ్రీను. పద్మ పిఠాపురం నియోజకవర్గం తెలుగు యూత్ అధ్యక్షులు నల్లా శ్రీను మట్ట గణేష్ అశోక్ తిరుమల రావు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి జగ్గంపేట

కర్నూలు జిల్లా, కర్నూలు మండలం, బి తాండ్రపాడు గ్రామంలో ప్రభుత్వ భూములలో గుడిసెలు నిర్మించుకుని జీవిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద ప్రజలపై దాడి చేసి, వారి గుడిసెలను తగలబెట్టిన భూ కబ్జాదారుల నిరంకుశత్వాన్ని ఖండిస్తూ, నిరాశ్రయులైన పేదలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం,రంగవల్లి నగర్ లో నిరసన ధర్నా నిర్వహించారు. భూ కబ్జాదారుల నిరంకుశత్వాన్ని ఖండిస్తూ, నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకోవాలంటూ నినదించారు. ఈ నిరసన ధర్నా ను ఉద్దేశించి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ ఉండడానికి ఇల్లు లేక అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కర్నూలు జిల్లా బి తాండ్రపాడు గ్రామంలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన నిరూ పేదలపై భూకబ్జాదారులు దాడి చేయడాన్ని, వారి గుడిసెలను తగలబెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. పేదలను అక్కడ నుండి తరలించి ఆ భూమిని కబ్జా చేసే లక్ష్యంతోనే ఈ దాడి జరిగిందన్నారు. తమ గుడిసెలు కాపాడుకునే క్రమంలో ఆందోళనకారులు భూ కబ్జాదారుల రౌడీలపై ప్రతిఘటించే క్రమంలో పలువురు




పేద మహిళలకు గాయాలయ్యాయి అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకునే కర్నూలు జిల్లా బి తాండ్రపాడు లో జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి, దళిత పేదలపై దాడులు చేసిన భూకబ్జాదారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిరాశ్రయులైన పేదలను అన్ని విధాల ఆదుకోవాలన్నారు.ఆ భూమిని సర్వే చేసి నిరాశ్రయులైన పేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్, నాయకులు కె రామలింగేశ్వర రావు,డి.సురేష్, జాన్,సోమరాజు,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## మాజీ ఎమ్మెల్యే అన్నా ను మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం టౌన్ స్థానిక జవహర్ నగర్ కాలనీ నందు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు గృహంలో వైస్సార్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు నూతనంగా నియమిం పభడిన మార్కాపురం నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుంకన్న గిద్దలూరు మాజీ శాసన సభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబుని దుశాలువ, పూల మాల,బుకేతోసన్మానించారు.సుంకన్న మాట్లాడుతూ నా మీద పెట్టిన ఈ బాధ్యతను సక్రమం గా నిర్వర్తిస్తను అని అన్నా రాంబాబు కి తెలియపరచడం జరిగింది.

## పారిశుధ్య సమస్య లేకుండా చూడండి.

### భగత్ సింగ్ కాలనీలో పర్యటించిన కమిషనర్ నారాయణరావు..

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మున్సిపల్ కమిషనర్ నారాయణరావు అధికారులతో కలిసి భగత్ సింగ్ కాలనీ 16 వార్డ్ కౌన్సిలర్ హర్శిత బాబీ తో గురువారం ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకూ విస్తృతంగా పర్యటించారు.వార్డులో డ్రైనేజీ కాలవలు,లైటింగ్, రోడ్డుపై మురుగంటలోనూ పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన వార్డు కౌన్సిలర్.పారిశుధ్య సమస్య లేకుండా పనిచేయాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.తడి,పొడి చెత్త వేర్వేరుగా ఇస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్న కమిషనర్ సమన్వయంతో అధికారులు పనిచేసి పట్టణాన్ని సంపూర్ణ పారిశుధ్య పట్టణంగా తీర్చిదిద్దాలని సూచించారు.

## వినియోగదారుల దగ్గరికే రైతులు పండించిన పంటలు ఈ తరహాతో దళారులకు చెక్


ప్రజా భూమి ముద్దనూరు



రైతులు వారు పండించిన పంటను డైరెక్ట్ గా వినియోగదారులకే అమ్మకాలు జరుగుతుండడంతో ఇటు రైతులకు అటు వినియోగదారులకు మంచి జరుగుతూ రైతుల నుండి వినియోగదారులను దోచుకుంటున్న దళారుల వ్యవస్థకు చెక్ పెట్టే వ్యవస్థ మొదలవుతుందని అర్థమవుతుంది. ఇప్పటికే రైతులు మార్కెట్లకు తమ పండించిన పంటలను మార్కెట్లోకి తీసుకువెళ్లకుండా డైరెక్ట్ గా వినియోగదారుల దగ్గరకే తీసుకెళుతూ రైతులు తమ పెట్టుబడులను మార్కెట్లో దళారులకు అమ్మకం జరిగే దానికన్నా కొంతఆదాయాన్ని సంపాదించుకుంటూ సంతృప్తి పడుతున్నారనేది నిజం. ఇప్పటికే కొందరు రైతులు వారు పండించిన పంటలను వారే అమ్ముకుంటూ ఉంటే మరికొందరు డైరెక్టుగా రైతుల దగ్గరికి వెళ్లి కొని వివిధ వాహనాల ద్వారా వీధులలో డైరెక్ట్ వినియోగదారుల దగ్గరికి తీసుకెళ్లి మార్కెట్లో కన్నా తక్కువ ధరకు అమ్ముతూఆదాయాన్ని ఎక్కువగా పొందుతున్నారని అర్థమవుతుంది. వీటికి ఉదాహరణగా ఈ మధ్యన వివిధ వాహనాల ద్వారా కూరగాయలు వీధి వీధినా మార్కెట్లో జరిగే హోల్ సేల్, రిటైల్ అమ్మకాల కన్నా తక్కువ రేట్లకు వినియోగదారులకు పేద ప్రజల దగ్గరికి తీసుకెళ్తూ వారి ఉదార బుద్ధిని తెలుపుతున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శేష వాహనంపై శ్రీ రంగనాధుడు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందులలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు శ్రీదేవి, భూదేవి అమ్మవారితో కలిసి శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ , శశిధర్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి ఉభేదారులకు అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుర ప్రజలు , ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. శేష వాహనంపై కొలువైన శ్రీ రంగనాథుడు పులివెందుల పురవీధులలో సాయంత్రం ఊరేగారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా పులివీడు బద్వేల్ జడ్జి వై.జె. పద్మశ్రీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఆదర్శ గ్రామంగా పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామాన్ని ఎన్నుకోవడం జరిగిందని బద్వేల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వై.జె. పద్మశ్రీ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు పోరుమామిళ్ళ మండలం పులివీడు గ్రామంను ఆదర్శ గ్రామంగా నిర్ణయించిన సందర్భంగా గురువారం సాయంత్రం బద్వేల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి. వై.జె. పద్మశ్రీ మరియు బద్వేల్ న్యాయవాదులు, డి.వి.యస్.ఆర్. క్రిష్ణ, షేక్. అజాద్ బాష, నూతి శ్రీనివాసులు, పోరుమామిళ్ళ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. వి. కొండారెడ్డి పులివీడు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామంలో ప్రజలు బావితరాలకు నీతి నిజాయితీగా ఉండాలని న్యాయం కొరకు కోర్టులకు, స్టేషనలకు తిరుగకుండా ప్రతి గ్రామాలకు ఆదర్శంగా నిలిచి చిన్న చిన్న సమస్యలు వుంటే సామరస్యంగా పరిష్కరించు కోవాలని కోరారు. న్యాయవాదులు మాట్లాడుతూ భార్యాభర్తల సమస్యల గురించి మరియు ఆస్థి పాస్తుల తగాదాల వాటి సమస్యలు వస్తే కేసులు గొడవలు లేకుండా పరిష్కరించుకోవాలని తెలియజేశారు. పోరుమామిళ్ళ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. వెంకట కొండారెడ్డి మాట్లాడుతూ న్యాయాన్ని చట్టాన్ని ప్రజలు ఏవిధంగా వినియోగించుకోవాలని సూచించారు. పజలు చీటికిమాటికి సమస్యలను సృష్టించు కోకుండా మంచి జీవితం జీవించాలని పులివీడు గ్రామ ప్రజలకు వివరించారు. పోరుమామిళ్ల పోలీసువారి సహకారంలో ఈ విజ్ఞాన సదస్సు విజయవంతంగా జరిగింది.




# ప్రాణం ఉన్నంత వరకు వైఎస్ కుటుంబం వెంటే ఉంటాం

**టిడిపి నాయకులు అనైతిక రాజకీయాలు చేస్తున్నారు**

**స్వార్థపరులు మాత్రమే పార్టీ వీడారు**

**స్వార్థ రాజకీయాలు చేయడం టిడిపి నాయకులకు తగదు**

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఇద్దరు వైకాపా కౌన్సిలర్లు కేవలం తమ స్వార్థం కోసమే పార్టీని వీడారు. పులివెందులలోటిడిపి నాయకులు నీచ రాజకీయాలు మరోసారి బయటపడ్డాయి. టిడిపి నాయకులు కేవలం తమ రాజకీయం ఉనికి కోసం డబ్బులతో అలాగే ఇతర ప్రలోభాల గురిచేసి వైసీపీ కౌన్సిలర్లను సంతలో పశువుల మాదిరి కొనడం జరుగుతోందని, కట్టె కాలే వరకు వైయస్ కుటుంబం వెంటనే ఉంటామని వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, ఖాదర్ బాషా, రాజశేఖర్ రెడ్డి, పురుషోత్తం,లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి, కాంతమ్మ, గాజుల సలీమా, మల్లికార్జున, పద్మావతి, గాజుల శైలజ, రామాంజనమ్మ లు అన్నారు. గురువారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైయస్ కుటుంబం తమపై ఎంతో నమ్మకం ఉంచి తమకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్లుగా అవకాశం ఇవ్వడం జరిగింది అన్నారు. పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిలు తమ పట్ల ఎంత గౌరవంగా పార్టీలో స్థానం ఇచ్చి మా వార్డులలోని ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారు అన్నారు. పులివెందుల పట్టణంలో గాని అలాగే వార్డులలో గాని ఏమైనా సమస్యలు ఉంటే వైఎస్ మనోహర్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళితే ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. పార్టీలో కార్యకర్తలుగా ఉన్న తమకు కౌన్సిలర్లుగా చేసి ప్రజలకు సేవ చేసే భాగ్యం వైయస్ కుటుంబం మాకు కల్పించిందన్నారు. అలాంటి వైయస్ కుటుం బాన్ని ఇద్దరు వ్యక్తులు మోసం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము అని వారన్నారు. అధికా ర పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగిపోవడం సిగ్గుచేటు అన్నారు . పార్టీ వీడిన కౌన్సిలర్లకు పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరిగింద న్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ కౌన్సి లర్లు అన్ని రకాలుగా లబ్ధి పొందడం కూడా జరి గిందన్నారు. ఇప్పుడు కేవలం డబ్బుకి ఆశపడి కన్న తల్లి లాంటి పార్టీని వదిలి వెళ్లడం నీచమైన చర్య అన్నారు. అధికార పార్టీ నాయకులు పులివెందుల లో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయ డంలో శ్రద్ధ పట్టాలి కానీ కౌన్సిలర్ల మీద మాత్రమే శ్రద్ధ పెట్టారన్నారు. వారి పార్టీ అధికారంలో ఉంది కాబట్టి పులివెందులకు ఏదైనా నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తే ప్రజలు హర్షిస్తారు అన్నారు. అలాకాకుండా వారు అనైతికంగా సంపాదించిన డబ్బులతో ఇలా కౌన్సిలర్లను కొనుగోలు చేయడం పట్ల ప్రజలు అసహ్యించుకుం టున్నారు అని వారన్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని ప్రలోభాలకూ కు గురిచేసిన తామంతా కట్టె కాలే వరకు వైయస్ కుటుంబం వెంటే నడుస్తాం అని వార న్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు వైఎస్ కుటుంబం ఎప్పుడు చేయలేదన్నారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు పులి వెందుల అభివృద్ధిపై శ్రద్ధ పెట్టాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమం లో నర్సారెడ్డి, శేషయ్య గౌడ్, సుంకర రవి, శ్రీనివాస రెడ్డి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం 2025 – 26 విద్యా సంవత్సరమునకు 5 వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ డి ఆశలత గురువారం లో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఎస్సీ ఎస్టీ,బిసి,ఓసీ లు వినియోగించుకోవాలని తెలిపారు.గురుకులంలో 5 వ తరగతి చేరుటకు 2024 –2025 ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4వ తరగతి చదివి ఉండవలెననీ తెలిపారు.ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 01.09.2012 నుండి 31.08.2016 తేదీల మధ్య జన్మించి ఉండవలెను. బీసీ%ఉ%బీసీ సి,ఓసీ లు 01.08.2014 31.08.2016 జన్మించి ఉండాలని తెలిపారు.ఇంటర్మీడియట్ చేరుటకు 2024 – 2025 సం" 10వ తరగతి చదివి మొదటిసారి ఉత్తీర్ణులై ఉండవలెనని అభ్యర్థులు తమ జిల్లాల్లో ని పాఠశాల




/ కళాశాలలో మాత్రమే దరఖాస్తు చేయవలెను.అభ్యర్థి యొక్క తల్లి లేక తండ్రి వార్షిక ఆదాయము లక్ష రూపాయలు మించరాదని తెలిపారు.ప్రవేశ పరీక్ష నిర్వహించే తేది: 5వ తరగతి కి 06.04.2025 ఉ10 గం నుండి 12 గం. వరకు.ఇంటర్మీడియట్ కి 06.04.2025 మధ్యాహ్నం. 2 గం నుండి 4.30 గం.ల వరకు ఉంటుందని తెలిపారు.సీట్లు రిజర్వేషన్ భర్తీ క్రింద తెలిపిన లింకులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. https:apgpcet.apcfss.in దరఖాస్తు చేయడానిక కావలసినవి విద్యార్థి ఫోటో, రేషన్ కార్డు నెంబరు,విద్యార్థి ఆధార్ కార్డు, విద్యార్థి క్యాస్టు సర్టిఫికేట్ ఉండాలని తెలిపారు.విద్యార్థులకు కల్పించబడు ఉచిత సౌకర్యములు.కార్పోరేట్ స్థాయిలో స్టడీ అవర్లతో కూడిన ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య అందించబడునని డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కానుకగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు, షూస్, యూనిఫాం,బెల్ట్ నిబంధనల ప్రకారము తల్లికి వందనం .పర్తిస్తుందని, మనబడి,మన భవిష్యత్తు ద్వారా ముస్తాబైన సుందరమైన తరగతి గదులు,ప్రయోగశాలలు, చక్కని ల్యాబరేటరీలలో కంప్యూటర్ విద్య.విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన వసతి గృహము.ప్రభుత్వ నిబంధనలు ప్రకారము పరిశు భ్రమైన పోషకాహార పదార్థాలతో కూడిన భోజనము నిపుణులైన సిబ్బందిచే యోగా, వ్యాయామ విద్య,క్రీడలు, ఆరోగ్య పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. వివరాల కొరకు 9441149837 ఈ నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి సీఐ నరసింహులు

ప్రజాభూమి, పులివెందుల



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి అని అర్బన్ సీఐ నర సింహులు అన్నారు. గురువారం ఆయన పట్టణం లోని పలు ప్రాంతాలలో వాహనాల తనిఖీ నిర్వ హించారు ఈ సందర్భంగా వాహనాలకు సంబం ధించి రికార్డులు, లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహన దారులు ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు వాహనాలకు సంబంధించి రికార్డులను తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. అలాగే రోడ్డును ఆక్రమించు కొని దుకాణాలు ఏర్పాటుచేసిన వారిని హెచ్చరించారు.

## వెట్టి చాకిరీ, అక్రమ రవాణా అరికడదాం

### - సంబంధిత గోడ పోస్టర్లను విడుదల చేసిన జాయింట్ కలెక్టర

ప్రజాభూమి, వేంపల్లె






వెట్టిచాకిరీ ని నిర్మూలిద్దాం, మానవ అక్రమ రవాణాను అరికడదామని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పిలుపునిచ్చారు. చిత్తూరు రోప్స్ సంస్థ సహకారంతో కళామైత్రి కళా బృందం పాట మాటల ద్వారా ప్రజలను చైతన్య పరిచేందుకు సంబంధిత గోడ పోస్టర్లను ఆమె విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ పూర్తి స్థాయిలో అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సమాజంలో వెట్టిచాకిరీకి స్థానం లేకుండా చేయాలని కోరారు. తల్లిదండ్రులు పేదరికం వల్ల పిల్లలు బలవంతంగా వెట్టి చాకిరీలోకీ నెట్టి వేయబడుతున్నారని, ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా తల్లిదండ్రులు తమ పిల్లలను వెట్టి చాకిరీలోకీ నెట్టవద్దని సూచించారు. పిల్లల చదువుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చిన్నయ్య, తహసీల్దార్ హరినాథ్ రెడ్డి, సిఐ సురేష్ రెడ్డి, ఆర్ఐ లోకేష్, ఎస్సై రంగరావు, పోలీసు సిబ్బంది, కళాబృందం టీమ్ లీడర్ వేమనారాయణ, నరసింహులు, అనురాధ, లక్ష్మి, జగదీష్, బొజ్జప్ప పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యవసాయ పథకాలను పారదర్శకంగా చేసేందుకే రైతు రిజిస్ట్రేషన్

ప్రజా భూమి ముద్దనూరు



రైతులకు వ్యవసాయ పథకాల లను పారదర్శకంగా అందించుటకే రైతు రిజిస్ట్రేషన్ శ్రీకారం అని వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారుమండల పరిధిలోనిలోని కొత్త పల్లె పెనికలపాడు గ్రామాలలో రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సొంత భూమి కలిగిన ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని గ్రామ రైతులకు అవగాహన కల్పించారు.అలాగే రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులు దూర ప్రాంతాల్లో ఉన్నా ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు అయిన నెంబర్ కు ఓటిపి వస్తుంది. ఓటిపి ద్వారా కూడా రైతులు నమోదు చేసుకోవచ్చును అన్నారు.ఎన్ని గ్రామాల్లో పొలం ఉన్న ఒక చోట నమోదు చేసుకుంటే సరిపోతుంది అన్నారు.రాబోయే రోజుల్లో ప్రతి పథకం కూడా విశిష్ట గుర్తింపు (యూనిక్ ఐడి )సంఖ్య ద్వారానే పథకాలు పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అన్నారు.ప్రతి రైతు ప్రతి పథకం లబ్ధి పొందేలా తమ సిబ్బంది నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు యమ్.పవన్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉపాది, వాటర్ అధికారులపై కడపజిల్లా కలెక్టర్ శ్రీధర్ నాయుడు మండిపాటు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



బి. కోడూరులో జరిగిన ఉపాది వాటర్ షేడ్ పనులను కడపజిల్లా కలెక్టర్ శ్రీధర్ నాయుడు ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన డకౌట్ గుంతలు, చెక్ డ్యాం లు, వాటర్ షేడ్ లను తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఉపాది, వాటర్ షేడ్ అధికారులను పనులకు సంబంధించిన వివరాలు, రికార్డులను అడిగారు. వారు సరైన రికార్డులను చూపించలేక పోవడంతో అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ వస్తున్నారని తెలిసి కూడా రికార్డులను దగ్గర ఉంచుకోలేరా అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.అడిగిన సమాచారంపై అధికారులు సమాధానం పొంతన లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అదేవిధంగా పెద్దుళ్లపల్లె గ్రామంలో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలు సుకున్నారు.గ్రామంలో ఉద్యానవనాల అభివృద్ధిపై ఆయన వివరించారు. మామిడి, సపోటా, దానిమ్మ,వంటి తోటలను సాగు చేసుకుంటే మంచి ఆదాయం వస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రాజెక్టుల మహాసభను జయప్రదం చేయాలి: సిపిఐ, రైతు సంఘం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాయలసీమతో పాటు, నెల్లూరు ప్రకాశం జిల్లాలలోని పెండింగ్, అసంపూర్తి ప్రాజెక్టు లను తక్షణమే పూర్తి చేయాలనే సంకల్పం తో ఈనెల 22 నుండి 24 వరకు కడప లోజరిగే ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభ లను జయప్రదం చేయాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్,మండల కార్యదర్శి రవికుమార్‌ల ఆధ్వర్యంలో సీపీఐ, రైతుసంఘం సభ్యులచే కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలుఅయినకడప,కర్నూలు అనంతపురం, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఒక్క రూపాయి నిధులను కూటమిప్రభుత్వంకేటాయించలేదని మండి పడ్డారు. కృష్ణ, తుంగభద్ర, గోదావరి, పెన్నా,నదులుఅనుసంధానంకోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తున్నారు తప్ప ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కరువు నివారణచర్యలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. అదేవిధంగా కడపజిల్లాలో ప్రతిగ్రామానికి,సాగునీరు, త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బ్రహ్మసాగర్ పంటకా లవలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గాలేరు నగరి గండికోట, వెలుగోడు, హంద్రీనీవా ,ప్రాజెక్టులకు నీరు ఇవ్వాలని, లోయర్ సగిలేరుప్రాజెక్టుషట్టర్లుకొత్తవినిర్మించి లీకేజీలను అరికట్టాలని కోరారు. రానున్న వేసవికాలాన్నిదృష్టిలో ఉంచుకొని ప్రతి ప్రాజెక్టులో నీరు నిల్వ ఉంచి త్రాగునీటి సమస్య ప్రభలకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్యశ్రీశైలం,నాగార్జున సాగర్ కృష్ణ జలాల వివాదంపరిష్కారం చేయాలని కోరారు.రాయలసీమ జిల్లాల్లో నీటి అవసరాలకు అనుగుణంగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తికి నిధులు విడుదలచేయాలని కోరారు. నీటిఆవశ్యకత గురించి ఈనెల 22 నుంచి 24 వరకు కడప లో జరిగే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని ఈమహాసభలను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, పేరయ్య, కాసిం, అన్వర్, వీరవల్లి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు లక్ష్మీదేవి అనే మహిళకు ప్రసవం కోసం చేరి ప్రసవ సమయంలో రక్తం తక్కువగా ఉండటంతో బి పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు జె.అశోక్ కుమార్ చేత రక్తదానం చేయించారు. జె.అశోక్ కుమార్ ఇప్పటికీ 30 సార్లు రక్తదానం చేశారు. మహిళ కుటుంబ సభ్యులు రక్తదాత అశోక్ కుమార్ కు, ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు హేమంత్ పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు పిహెచ్ సి లలో అబార్షన్ లపై ఆడిట్

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య గురువారం జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని పిపి యూనిట్ జిల్లా ఆసుపత్రి నందు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన అబార్షన్ లపై వారు ఆడిట్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అవసరం లేకున్నా అబార్షన్ లు చేయించుకొంటున్నారని ఇందుకు కారణం ఆడపిల్ల పుడుతుందని, మొదటి లేదా రెండవ కాన్పు నందు ఆడపిల్లలు పుట్టినవారు ఈ అబార్షన్ చేయించుకొంటున్నారని, ఆడిట్ చేసి ఎక్కడ అబార్షన్ లు చేయుంచుకొంటున్నారో విచారించి సంబంధిందించిన ప్రైవేట్ ఆసుపత్రు లపైన చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని, తల్లి ఒకసారి అబార్షన్ చేయుంచుకోవడం వలన మరల గర్భం ధరించే అవకాశాలు తగ్గుతాయని, అలాగే తల్లిదండ్రులు కూడా ఆడబిడ్డ అయినా మగబిడ్డ అయినా సమానం అని గుర్తించి వారి ఎదుగుదల పాటు పడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్లు, ఏ యన్ ఎం మరియు ఆశలు పాల్గొన్నారు.

## పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి
### - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా

ప్రజాభూమి, వేంపల్లె



పట్టుదల, ఆత్మవిశ్వాసంతో విధ్యార్థి దశ నుంచే ముందు కెళ్లాలని, అనుకున్న లక్ష్యాన్ని అధిరోహించాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా అన్నారు. గురు వారం ట్రిపుల్ ఐటికీ కడప పిఎం శ్రీ కేంద్రియ విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు సందర్శించారు. ముందుగా వీరికి డైరెక్టర్ తో పాటు పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ స్వాగతం పలికారు. చిన్న వయసులోనే చదవు పట్ల శ్రద్ధ చూపడం, పెద్ద పెద్ద కళాశాలల్లో స్థానం సంపాదించుకునే విషయాలపై మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్రియ విద్యాలయ ఉపాధ్యాయులు సత్యప్రసాద్, రాజేశ్వరి, నూర్జహాన్, కస్తూరి, ప్రతిమ, చంద్రిక, శ్రీలత, రమేష్, గంగరాజు, ఫయాజ్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన భూమిరెడ్డి ఉమాదేవి

ప్రజాభూమి,పులివెందుల (తొండూరు)



తొండూరు మండలం, బూచుపల్లి గ్రామానికి చెందిన కదిరి రవిశంకర్ రెడ్డి మేనకోడలు లావణ్య, వీర శివానందరెడ్డి ల వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి గురువారంహాజరై నూతన వధూవరుల ను అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వధూవరులను ఆశీర్వదించారు.

## రాచమల్లు మునిరత్నమ్మ పెద్దకర్మ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తల్లి దివంగత రాచమల్లు మునిరత్నమ్మ పెద్దకర్మ కార్యక్రమాన్ని గురువారం ఆమె కుమారులైన రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి మరియు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివంగత రాచమల్లు మునిరత్నమ్మ కుమారులు మరియు వారి కుమార్తె మరియు మనవళ్లు, మనవరాల్లు, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో 15 లక్షల రూపాయలు స్వాహా

**రాత్రికి రాత్రే ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా**
**ఫీల్డ్ అసిస్టెంట్ ను రాజీనామా చేయించి , టెక్నికల్ అసిస్టెంట్ ను కాపాడుతున్న అధికారులు ?**

ప్రజాభూమి పోరుమామిళ్ళ :





శ్రీ అవధూత కాశి నాయన మండలం గొంటువారిపల్లె పంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో లక్షల రూపాయలు స్వాహా జరిగినట్లు గ్రామస్తులు సోషియల్ ఆడిట్ బృందానికి ఫిర్యాదు చేశారు.
సోషల్ ఆడిట్ బృందం వారు జరిపిన విచారణ నందు నిజాలు బయటపడ్డాయి.ఆడిట్ నందు రేఖలగడ్డ రామచంద్రయ్యకు పండ్ల తోటల పెంపకం అధికారులు మంజూరు చేశారు. అతని పొలం నందు ఎటువంటి పనులు చేయకుండానే గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం మెయింటెనెన్స్ బిల్లులు పెట్టుకుని ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడ్డారు. అదే గ్రామంలో లేనటువంటి సంబోజీ.రమణయ్య పేరు మీద పండ్ల తోటల పెంపకం శాంక్షన్ చేసి వీరే బిల్లులు చేసు కొని అవినీతికి పాల్పడ్డారు. పూల వెంకటమ్మ కు నిమ్మతోట, మామిడి శాంక్షన్ చేసి తమకు చెందాల్సిన బిల్లులను వేరే వెండర్కు దారి మళ్లించి వీరు డ్రా చేసుకున్నారు. పై విషయాలను సోషల్ ఆడిట్ బృందం విచారణ చేసి గ్రామసభ నందు పై విషయాలను డిఆర్పి చదవడం జరిగింది. ఈ పంచాయతీ నందు అవినీతికి పాల్పడిన టిఏ ను సేవ్ చేయడానికి ఫీల్డ్ అసిస్టెంట్ ను రాత్రికి రాత్రే రాజీనామా చేపించి, అవినీతి పాయింట్లను జరగబోయే ఓపెన్ ఫారం పిడి ముందు చదవకుండా డ్రాప్ చేయాలని ఆడిట్ బృందానికి కొందరు రాజకీయ నాయకులు హుకుం జారీ చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ ఇక్కడే కాకుండా ఎక్కడా పనిచేసిన ప్రతి మండలంలో ఆయన అవినీతి అక్రమాలు చాలా ఉన్నాయి బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇతను పనిచేసిన పోరుమామిళ్ల మండలం నందు ప్రతి పంచాయతీ లో నెలకు నాకు లక్ష రూపాయలు ఇవ్వండి పంచాయతీ నందు మీరు ఎటువంటి పనులు చేయకపోయినా మీకు వారానికి 2000 రూపాయలు కూలీలకు వేస్తాను అని పలు గ్రామ పంచాయతీ లలో అవినీతికి పాల్పడ్డారని అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఇంతటి అవినీతికి పాల్పడుతున్న టెక్నికల్ అసిస్టెంట్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పాడి పరిశ్రమకు ప్రోత్సాహం -పాడి రైతులు పురోభివృద్ధికి గోకులాలు దోహదం

**తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

ప్రజాభూమి ఒంటిమిట్ట:



తెలుగుదేశం,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామాలలో పాడి పరిశ్రమను ప్రోత్సహించేలా టిడిపి ప్రభుత్వం చేపట్టిన గోకులం షెడ్లు పశువుల సంరక్షణకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని,తద్వారా పశు పోషకుల్లో కూటమి ప్రభుత్వం ఆనందం నింపిందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.గురువారంఒంటిమిట్ట మండలం, చిన్న కొత్తపల్లె గ్రామం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కట్టా సుబ్బరాయుడు గంగల చెరువు చైర్మన్ కట్టా వెంకటరమణ మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పలుకూరు భాస్కర్ ఆధ్వర్యంలో పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి మినీ గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 లోనే తెలుగుదేశం ప్రభుత్వం గ్రామాలలో పాడే రైతుల శ్రేయస్సును గుర్తించి గోకులం షెడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టిందని,అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణాల పట్ల నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించి పశు పోషకుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని చమర్తి జగన్ మోహన్ రాజు గారు విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గోకులం షెడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టిందని, గ్రామాలలో పశుపోషణ,గొర్రెలు,మేకల పెంపకానికి పాడి పరిశ్రమకు ఎంతగానో దోహదపడేలా మెరుగైన వసతితో మినీ గోకులం పేరిట షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామన్నారు,ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య,మాజీ ఎంపీటీసీ ఓబినేని సుబ్బమ్మ,ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్,సీనియర్ టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య సీనియర్ నాయకులు న్యాయవాది రామదాసు టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల శ్రీహరి టిడిపి నాయకులు పలుకూరు దత్తాత్రేయులు నాయకులు న్యాయవాది ఆదినారాయణ రావు టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ శివకుమార్ శివారెడ్డి,మండల యువ నాయకులు హరినాథ్ రెడ్డి,శరత్రెడ్డి,సుబ్బారెడ్డి,బొడిచర్ల శ్రీనివాసులు,రాచపల్లె శ్రీనివాసులు, చిన్న కొత్తపల్లి బీసీ నాయకులు తమ్మిశెట్టి మధు బీవీ రమణ, మైనార్టీ నాయకులు చాన్ భాష సిద్ధవటం నాయకులు సర్పంచ్ ప్రతాప్ నాయుడు నగేష్ నాయుడు పలుకూరు శ్రీరాములు పలుకూరు వెంకటేశ్వర్లు పలుకూరు శ్రీనివాసులు పలుకూరు సుబ్బయ్య పలుకు అశోక్ కుమార్ పలుకూరు సుబ్బయ్య (భజన గురువు) బీసీ నాయకులు సనకన నడిబయ్య మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ కొండయ్య స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీను డీలర్ వెంకటరమణ చిన్నప్పు నగేష్ దొడ్డిపల్లి రవిశంకర్ పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధికి, సాధికారతకు కృషి చేయాలి

**- ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం**
**- సరోజిని నాయుడు చిత్రపటానికి నివాళులు**

ప్రజాభూమి, వేంపల్లె



మహిళా అభివృద్ధికి, సాధికారతకు కృషి చేయాలని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఆ కళాశాల ప్రాంగణంలో స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా గవర్నర్ సరోజిని నాయుడు యావత్ మహిళా లోకానికి ఆదర్శమన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో పాత్ర, సాహిత్య రంగంలో ఆమె చేసిన కృషి గురించి వివరించారు. అలాగే ఆమె రచించిన గ్రంథాల్లో ద గోల్డెన్ థ్రెషోల్డ్, బ్రోకెన్ వింగ్స్ లు నైటింగేల్ ఆఫ్ ఇండియా గా పిలవడానికి కారణమైనట్లు వెల్లడించారు. అంతేకాకుండా కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ నేటి మహిళలు వివిధ రంగాల్లో పేరు సంపాదిస్తున్నారంటే, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, సరోజిని నాయుడు వంటి మహిళా మణుల ఆదర్శమని పేర్కొన్నారు. అధ్యాపకులు గంగాధర్, మాధవరావు, కేశమ్మ, రేష్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మసీదు నిర్మాణాన్ని ఆపాలి

**తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన హిందూ జేఏసీ నాయకులు**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోనీ కదిరి రోడ్డు సమీపంలో అధికారుల నుంచి ఏటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మసీదు నిర్మాణ పనులను నిలుపుదల చేయించాలని పులివెందుల తహశీల్దార్ నజీర్ అహ్మద్ కు హిందూ జేఏసీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల సాగర్, లోకేష్, రాఘవరెడ్డి, కొండారెడ్డి, లు గురువారం తాసిల్దార్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ లోనిఎర్రగుడి పల్లె గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 73/5, 79/6 గల భూమిలో వేసిన 90 శాతం ప్లాట్లను హిందువులు కొన్నారని కొంతమంది వ్యక్తులు ఏటువంటి అను మతులు లేకుండా ప్లాట్లల్లో మసీదు నిర్మాణం చేపట్టారని వారు అన్నారు. స్థానికంగా ఉన్నటు వంటి 90 శాతం మంది ఆ మసీదు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న మసీదును నిర్మిస్తున్నటువంటి వ్యక్తులు మిగతా ప్రజల అభిప్రాయాలను లెక్క చేయకుండా మసీదు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నా రని అన్నారు. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మసీదు నిర్మాణాన్ని నిలిపివేయాలంటూ తహశీల్దార్ నజీర్ అహ్మద్ కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాదు, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శంకరాపురంలో అగ్ని ప్రమాదం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

మండలంలోని శంకరాపురం గ్రామంలో గురువారం అగ్ని ప్రమాదం సంభవించినట్లు ఫైర్ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన శ్రీనివాసులు యొక్క రెండు బోద కొట్టములు అగ్నిప్రమాదానికి గురైసుమారు నాలుగు లక్షల రూపాయలు నష్టం, ప్రమాదంలో ఇంటినందు సామానులు, చేనేత మొగ్గాలు, బీరువాలు అగ్ని ప్రమాదానికి గురైనాయని వివరించారు.



## సినిమా థియేటర్ యజమానులతో తహసీల్దార్ సమావేశం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చాంబర్ నందు పట్టణంలోని సినిమా హాళ్ల యాజమనులతో ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు గురువారం తహసీల్దార్ గంగయ్య సమాచారం నిర్వహించారు. కొత్త సినిమాలు విడుదల అయిన సమయంలో టిక్కెట్లు అమ్మే విషయములో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సినిమా హాల్ క్యాంటీన్ నందు విక్రయించే వస్తువులు ప్రభుత్వం వారు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని వివరించారు. ఈ విషయముల పై ఏవైనా ఫిర్యాదులు వస్తే ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సినీ యాజమాన్యం పై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మల్లికార్జున కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం

- మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా పంపిణీ
- హిందూపురం ప్రెస్ క్లబ్ ను అభినందించిన యూనియన్ నేతలు



ప్రజాభూమి, హిందూపురం

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మినీ మహాసభ విజయవంతమయింది. ఇందులో భాగంగా జిల్లా ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యంలో రూ 20 వేల చెక్కును ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మల్లికార్జున కుటుంబానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులు మీదుగా అందజేశారు. అనంతపురం తో పాటు హిందూపురంలో మల్లికార్జున ఎంతో కాలంగా వివిధ దిన పత్రికల్లో పనిచేసి సమాజ సేవకు ఎంతో దోహదపడ్డారని... ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో కూడా ఎలాంటి అవినీతికి పాల్పడకుండా విలువలతో పనిచేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారని మంత్రి సత్య కుమార్ యాదవ్ కు యూనియన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, సీనియర్ పాత్రికేయులు లేపాక్షి రాంప్రసాద్, వార్త ప్రకాష్, సుధాకర్ తదితరులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మల్లికార్జున కుమారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విన్నవించారు. ఇందుకు వెంటనే స్పందించిన మంత్రి తప్పకుండా న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. మల్లికార్జున కుమారుల బయోడేటాను తీసుకున్నారు. తాను తప్పకుండా అన్ని విధాల న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నపాత్రికేయులు... చంద్రశేఖర్ రెడ్డి, బి ఆర్ కే గిరి, శివకుమార్, నాగేంద్ర, రాజగోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కరించి ఆదుకోండి

-చైర్మన్ వేడుకున్న వార్డు ప్రజలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

నీటి కోసం తాము ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని స్థానికులు మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ ఎదుట వేడుకున్నారు. వార్డు పర్యటనలో భాగంగా చైర్మన్, మున్సిపల్ అధికారులు గురువారం పురపాలక సంఘం పరిధిలో 35, 36వ వార్డుల్లోని డ్వాక్రా కాలనీ, వేంకటేశ్వర కాలనీ , దండురోడ్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డు ప్రజలు రోడ్లు ఏమాత్రం లేవని, మురికి కాలువలు లేకపోవడంతో రోడ్లపైనే నీరు వదులుకోవాల్సి వస్తోందని, పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, వీధి దీపాలు అరకొరగా వెలుగుతున్నాయని పేర్కొన్నారు. ఆయా సౌకర్యాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. ముఖ్యంగా నీటి సమస్య జఠిలంగా ఉందని చెప్పారు. ఇందుకు స్పందించిన చైర్మన్ అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసమే ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీరు, వీధి దీపాలు, రహదారులు, మురికి కాలువలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏ.ఈ. శంకర్, కౌన్సిలర్ సతీష్ కుమార్, టిడిపి నాయకులు హరీష్, నాగేంద్ర, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కాలువ పూడికతీత పూర్తయితేనే నీళ్లు వదులుతాం - వైవిఆర్ ప్రాజెక్టు జేఈ




ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలోని యోగివేమన జలాశయం(వైవిఆర్ (ప్రాజెక్ట్) ఎడమ కాలువకు నీరు వదలాలని ఎస్.బ్రాహ్మణపల్లి, గాండ్లవారిపల్లి రైతులు ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రాజెక్టు జేఈ కృష్ణకుమారు, ప్రాజెక్ట్ చైర్మన్ జయప్రకాష్, రైతులు కాలువను గురువారం పరిశీలించారు. కాలువలో పూడిక పేరుకుపోయిందని, జనుము, గడ్డి ఏపుగా పెరిగినందువలన నీరు వదిలిన ప్రయోజనం ఉండదని ఏ మాత్రం నీరు ముందుకు పోయే పరిస్థితి లేదని కాలువ కిరువైపులా జంగ్లీ క్లియరెన్స్ అసంపూర్తిగా ఉందని జేఈ కృష్ణకుమార్ పేర్కొన్నారు. బోర్లలో నీరు అడుగంటిపోయిందని వారం, పది రోజుల్లో పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉన్నందున ఎలాగైనా ఎస్ బ్రాహ్మణపల్లి చెక్ డ్యాములకు, గాండ్లవారిపల్లి చెరువుకు నీరు వదలాలని ఆయాగ్రామ రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై కూటమినాయకులైన అధికారులతో సంప్రదింపులు చేసి సమస్యను పరిష్కరించాలని పలువురు రైతుల కోరుతున్నారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన ఎంపీ అంబికా

ప్రజాభూమి, అనంతపురము

నగరంలోని బళ్లారి రోడ్ లోని ఎం వై ఆర్ ఫంక్షనల్ లో గురువారం జరిగిన ఓ వివాహ మహోత్సవానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు కుమారుడు వినోద్ కుమార్ వివాహం జరిగింది. ఈ వివాహానికి ఎంపీ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎంపీతో పాటు వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి మంజునాథ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, వాల్మీకి డైరెక్టర్ ఈశ్వరయ్య, బందాకు రాజా, జిజిహెచ్ సభ్యులు మిద్దెల నరసింహులు, లవ కుమార్, వాల్మీకి సేవాదళ్ బుల్లెట్ లింగమయ్య, ముత్యాల శివ ప్రసాద్ పాల్గొన్నారు.



## సైబర్ మోసాలపై అప్రమత్తతకు "సైబర్ సురక్ష"

జెఎన్టీయు ఆడిటోరియంలో సైబర్ సేఫ్ అనంతపురం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్
ఫిబ్రవరి 13 నుంచి 26వ తేదీ వరకు జిల్లా పోలీసు శాఖ కార్యాచరణ ప్రణాళికలు అమలు





ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు వేగంగా విస్తరిస్తూ ప్రజల్ని విపత్తులోకి నెట్టేస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించడానికి సంకల్పించినట్లు జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం-జెఎన్టీయు ఆడిటోరియంలో సైబర్ సేఫ్ అనంతపురం కోసం "సైబర్ సురక్ష" (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "సాంకేతికత అభివృద్ధితో పాటు, సైబర్ నేరగాళ్లు కూడా తమ నైపుణ్యాలను పెంచు కుంటున్నారు. డేటా దొంగిలించడం, మోసపూరిత ఫోన్ కాల్స్, ఈమెయిల్ మోసాలు, సోషల్ మీడియాలో మోసాలు, బ్యాంకింగ్ డేటా దొంగిలించడం, ఆన్లైన్ షాపింగ్ మోసాలు, ఫేక్ సైట్లు, సోషల్ మీడియాలో భయపెట్టే సందేశాలు పంపడం వంటి నేరాలు చాలా మందిని వలలో వేసుకుంటున్నాయి. ముఖ్యంగా, బలహీనమైన పాస్వర్డ్లు, అవగాహన లేకుండా క్లిక్ చేసే లింక్స్, మీ వ్యక్తిగత వివరాలను పంచు కోవడం వంటి చర్యలు సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో జిల్లాలోని ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరక్షరాస్యుల నుండి ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ మోసాలపై అవగాహన తేవాలని సంకల్పించాం. సైబర్ సేఫ్ అనంతపురం కోసం "సైబర్ సురక్ష" (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమాన్ని తీసుకొచ్చాం" అని తెలిపారు. ఇందుకోసం మూడు డిజిటల్ వ్యాన్లను జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు తిప్పనున్నామన్నారు. సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి? ఎన్ని రూపాల్లో సైబర్ మోసాలు జరుగుతాయి? వీటికి అడ్డుకట్ట వేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ? అన్న అవగాహనను ప్రజలకు యాప్ సిములేటర్స్ ద్వారా తెలియజేస్తామన్నారు. అంతేకాకుండా... ఆటోల్లో ఆడియో వాయిస్ ప్లే చేసి ఇళ్లల్లో ఉంటున్న వారిలో సైతం చైతన్యం తెస్తామని, రద్దీ ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద సైబర్ అవేర్నెస్ పోస్టర్లను అతికిస్తామని, పోలీసు సిబ్బందిని ఆయా పరిధుల్లోని విద్యా సంస్థలకు పంపి విద్యార్థులను సైబర్ వలంటీర్లుగా నమోదు చేయించి.. తద్వారా ఆయా కుటుంబాలలో సైబర్ మోసాలపై అవగాహన తీసుకొస్తామని అన్నారు. కళాశాలలు, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, ఎన్జీవోలతో పాటు మీడియా ప్రతినిధులను భాగస్వాములను చేసుకుంటున్నామన్నారు. ముందుగా... వీరందరికీ సైబర్ నేరాలపై అవగాహన కల్పించి.. తద్వారా ప్రజలకు అవగాహన చేయాలని భావించామని ఎస్పీ పేర్కొన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సైబర్ క్రైం పోర్టల్ ఎన్.సి.ఆర్.పి.లో సైబర్ వలంటీర్ గా నమోదు చేసుకోవాలన్నారు. సాధారణంగా జరిగే చిన్న చిన్న చోరీల నుంచి అతి పెద్ద దోపిడీల వరకు జిల్లా ప్రజలు ఏడాదిలో రూ.5 కోట్లు సొమ్ము పోగొట్టుకుంటే... అదే సైబర్ నేరాల్లో గత 2 సంవత్సరాల్లో సుమారు రూ.53 కోట్లు పోగొట్టుకున్నారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు సైబర్ మోసాలపై అవగాహన, అప్రమత్తత అవసరమన్నారు.

సైబర్ నేరాలపై యాప్ సిములేటర్ల ద్వారా అవగాహన...

నియంత్రణకు జాగ్రత్తలు :

అవగాహన లేకపోవడం, అత్యాశ, అమాయకత్వం వల్ల ప్రజలు ఎలా సైబర్ నేరాల ఉచ్చులో పడతారోనన్న అంశాలను కూలంకషంగా వివరించారు. జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న సైబర్ నేరాల నుంచి బాధితులు సేఫ్ అయిన విధానాన్ని ప్రొజెక్టర్ లో వీడియో, ఆడియోల ద్వారా ఉదహరించారు. ఈ కార్యక్రమంలో జెఎన్టీయు వైస్ ఛాన్సలర్ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రమేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింగరావు, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాస రావు, సి.ఐ లు షేక్ జాకీర్ ,ధరణీ కిశోర్, క్రాంతికుమార్, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్, టెక్నాలజీస్ ఎం.డి మణికంఠ గౌతమ్, పోలీసు అధికారులు, జెఎన్టీయు అధికారులు, నగరంలోని వివిధ కళాశాలలు, బ్యాంకు అధికారులు, విద్యార్థులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, ఎన్జీవో మరియు మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి-అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

-అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి
-సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సచివాలయ ఉద్యోగులు, నాయకులు సమన్వయంతో వ్యవహరించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. గురువారం తన చాంబర్ లో మున్సిపల్ పరిధిలోని 6 , 43 సచివాలయం లలో పనిచేస్తున్న వార్డు కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశుద్ధ్యం మెరుగుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎప్పటికప్పుడు వీధుల్లో చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే వార్డుల్లో నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. తాను ఆకస్మిక పర్యటనలు చేసి పరిశీలన చేస్తానని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వార్డుల్లో రహదారులు, మురికి కాలువల ఏర్పాటుకు సంబంధించి సమగ్రమైన వివరాలను తయారుచేసి అందజేయాలని అమ్యూనిటీస్ కార్యదర్శులకు తెలిపారు. వార్డు పరిపాలన కార్యదర్శులు వివిధ కార్యదర్శులను సమన్వయం చేసుకొని ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారం లో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టి కి తీసుకు రావాలని, ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు . అలాగే అక్రమ కట్టడాలు లేకుండా జాగ్రత్త వహించాలని ప్లానింగ్ కార్యదర్శులకు సూచించారు . బాల్య వివాహాలు , బాల కార్మికులు లేకుండా చూడాలని , ప్రభుత్వ పథకాలు అర్హులు అందరికీ అందేలా చూడాలని పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది , 6 వ వార్డ్ బూత్ కన్వీనర్లు అశ్వర్థ నారాయణ , షబ్బీర్, వార్డు ఆర్పీ లు పాల్గొన్నారు.

## త్వరలోనే నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

- బడ్జెట్ సమావేశాల్లో దీని గురించి చర్చిస్తాం
: అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజి పై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం నగరానికి త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చి, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం ఆర్.అండ్.బి. అతిథి గృహంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజిపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్, మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై చర్చించనున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించారు. నగరంలో పరిస్థితులు, ప్రస్తుతం డ్రైనేజీ వ్యవస్థ ఉన్న తీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేయాల్సిన ఆవశ్యకత వంటి వాటి గురించి చర్చించారు. ఇది నిర్మించడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 750 కోట్ల రూపాయలతో నగరంలో అండర్ గ్రౌండ్ డైనేజి కి ప్రతిపాదనలు చేసినట్టు చెప్పారు. ఇప్పటికే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. తాజాగా బడ్జెట్ సమావేశాల్లో కూడా దీని గురించి చర్చిస్తామన్నారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పటిష్ట బందోబస్తు చేపట్టాలి



ప్రజాభూమి, అనంతపురము

జిల్లాలోని గుత్తి మండలం సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో పటిష్ట చర్యలు చేపట్టండని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ పి జగదీష్ ఆదేశించారు. ఈ నెల 15న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం ఎస్పీ సేవాఘడ్ ను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, బందోబస్తును సమీక్షించారు. ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండి భారీగా ప్రజలు, ప్రముఖులు విచ్చేస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావ లేకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, సిఐలు వెంకటేశ్వర్లు, చిన్నగౌస్, రాజు, మస్తాన్, ఎస్సైలు సురేష్ బాబు, రాఘవేంద్రప్పలు ఉన్నారు.

## క్రమబద్ధీకరణ పథకం - 2025 క్రింద తొలి దరఖాస్తు

నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ పథకం కింద ఇంటి పట్టా మంజూరుకు చర్యలు కలెక్టర్ వినోద్ కుమార్



ప్రజా భూమి అనంతపురం

ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్ధీకరణ పథకం కింద ఇంటి పట్టా మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని కక్కలపల్లి గ్రామంలో క్రమబద్ధీకరణ పథకం - 2025 క్రింద దరఖాస్తు చేసుకున్న మేకల మేరి లబ్ధిదారురాలి ఇంటికి వెళ్లి నేరుగా పరిశీలించి జిల్లా కలెక్టర్ వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సదురు లబ్ధిదారురాలితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు నంబరు 30, తేదీ: 29.01.2025 న ప్రభుత్వం జారీ చేసిన క్రమబద్ధీకరణ పథకం - 2025 (రెగ్యులరైజేషన్ స్కీం - 2025) కింద ఆక్షేపణ లేని ప్రభుత్వ భూముల్లో ఆక్రమించుకుని ఇల్లు కట్టుకున్న వారు ఎవరైనా ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటే క్రమబద్ధీకరించి సంబంధించిన దరఖాస్తుదారుడికి ఇంటి పట్టాను మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ పథకం కింద దారిద్ర రేఖకు దిగువన ఉండి 150 చదరపు గజాలు (స్క్వేర్ యార్డ్స్) లోపు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని ఇల్లు కట్టుకున్న వారికి ఉచితంగా క్రమబద్ధీకరణ చేసి ఇంటి పట్టా మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకం కింద సదరు లబ్ధిదారుని వార్షిక ఆదాయం 1,20,000 రూపాయలు మించకుండా ఉంటే ప్రభుత్వం ఉచితంగా క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. గురువారం సాయంత్రం క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ లబ్ధిదారురాలి ఇంటి వద్దకు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలన చేశారు. సంబంధిత లబ్ధిదారురాలు 72.6 చదరపు గజాలలో నిర్మించుకున్నట్లు లబ్ధిదారురాలు జిల్లా కలెక్టర్ కు తెలిపింది. తాను, తన కోడలు, తమ కుటుంబ సభ్యులు సుమారు 3 లక్షల 60 వేల రూపాయలు అప్పుగా తీసుకుని గృహాన్ని నిర్మించుకున్నట్లు తెలిపింది. ఈ పరిశీలనలో వారి కుటుంబ వార్షిక ఆదాయ వివరాలను, కుటుంబ సభ్యుల వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 150 చదరపు గజాల ప్రభుత్వ స్థలానికి పైబడి ఆక్రమించుకుని, నివాసం ఏర్పరచుకొని ఉంటే అలాంటి వారు 15 శాతం నుంచి 200 శాతం వరకు మార్కెట్ ధరను చెల్లిస్తే క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఇందుకు సంబంధించి గతంలో వారికి ఏదైనా ప్రభుత్వ పథకం కింద స్థలాలు పొంది ఉన్నారా, వెబ్ ల్యాండ్ కింద పరిశీలించారా, తదితర వివరాలను తహసీల్దార్ తో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఇందుకు సంబంధించి జిఎస్డబ్ల్యూఎస్ డేటాబెస్ తో కూడా పరిశీలించాలని పంచాయతీ సెక్రెటరీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారురాలి దరఖాస్తును ఫారం2లో పేర్కొన్న వివరాలన్నింటిని జిల్లా కలెక్టర్ అక్కడిక్కడే విఆర్ఓతో నమోదు చేయించారు. ఇక్కడున్న ప్రభుత్వ భూమిలో ఏమైనా కోర్టు కేసులు ఉన్నాయా, జాతీయ రహదారికి దగ్గరలో ఈ భూమి ఉందా, ఏదైనా ప్రాజెక్టులకు ఇక్కడ భూమిని కేటాయించారా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని కాలువను సబ్ డివిజన్ చేయాలని, సబ్ డివిజన్ చేసిన తర్వాతనే క్రమబద్ధీకరణ చేయాల్సి ఉంటుందని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, తహసీల్దార్ మోహన్ కుమార్, విఆర్ఓ, పంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677